# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 24, మే 2024 | 16 పేజీలు


## పార్వతిబ్యారేజీని పరిశీలించిన సీడబ్ల్యూసీఆర్‌పి బృందం

- కుంగిన గడ్డర్లను తనిఖీ చేసిన అధికారులు



2లో...

మంథని - ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టులోభాగంగా మంథని మండలం సిరిపురం వద్ద నిర్మించిన పార్వతిబ్యారేజీ, సరస్వతి పంప్‌హౌజ్‌ను గురువారం సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ నిపుణులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు పార్వతిబ్యారేజీ కిందకు వెళ్లి గేట్ల కింద ఉన్న గిడ్డర్లను తనిఖీ చేశారు. అదేవిధంగా పంప్‌హౌజ్‌లో మిషనరీల పనితీరును పరిశీలించారు.

# అకాల వర్షం అపార నష్టం

2 లో..



కనికరించని ప్రకృతి తడిసిన ధాన్యం రాశులు, తూకం వేసిన బస్తాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త : గొల్లపల్లి మండలంలో బుధవారం అర్ధరాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షానికి మార్కెట్ యార్డుతో పాటు గుంజపడుగులో తూకం వేసిన బస్తాలు, ధాన్యం రాశులు తడిసి రైతులు నష్టపోతున్నారు. సకాలంలో కొనుగోల్లు జరగక ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసి పోతుంది. దీంతో ధాన్యం కాపాడుకునేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. భారీ వర్షానికి మార్కెట్ యార్డు, గుంజపడుగులోని ధాన్యం రాశుల కిందకు నీరు రావడంతో వడ్లు తడిసి కొట్టుకొని పోయాయి. తూకం వేసి బస్తాలు సుమారు 1200 పైన ధాన్యం బస్తాలు పాక్షికంగా తడిసాయి. చిల్వాకోడూర్ చెందోళి, లొత్తునూర్ గ్రామాల్లో సాధారణ వర్షం పడింది.



2 లో..

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

8 మంది మావోయిస్టుల మృతి

12 మందికి తీవ్ర గాయాలు.. కొనసాగుతున్న కాల్పులు

జమ్మికుంట (హుజురాబాద్) ఆర్‌సి, ప్రభాత వార్త: దేశంలో అంతర్గత ప్రజాస్వామ్య భద్రతకు మావోయిస్టుల వల్ల ముప్పు వాటిల్లుతుందన్న నిఘా వర్గాల హెచ్చరికాలతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేసుకుంటూ ఆపరేషన్ ఖగార్ పేరుతో మే 23వ తేది వరకు జరిగిన 31 ఎన్‌కౌంటర్లలో 144 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీస్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో భాగంగానే... గురువారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్, నారాయణ్‌పూర్, బస్తార్ జిల్లాల సరిహద్దుల్లోని ఓర్చా పోలీస్ స్టేషన్ పరిధిలోని దండాకారణ్యంలో పోలీసులు గాలింపు చర్యలు చేపడుతుండగా మావోయిస్టులు పెద్ద సంఖ్యలో తారాసపడడంతో ఇరువర్గాల మధ్య మధ్యాహ్నం ప్రారంభమైన ఎదురుకాల్పులు సాయంత్రం 7 గంటల వరకు కొనసాగుతూనే ఉన్నట్లు తెలిసింది.

## నిలబడి పనులు పూర్తి చేయించండి

- పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దండి
- జూన్ 12లోపు పనులన్నీ పూర్తి కావాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



2లో...

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ప్రభుత్వం మీపై పెద్ద బాధ్యత పెట్టింది. పాఠశాలలను బాగు చేసే అవకాశాన్ని మీకిచ్చింది. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. ముందుండి నిలబడి పాఠశాలల్లో పనులన్ని పూర్తి చేయించాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.

## ధాన్యం తరలింపులో జాప్యం చెయ్యొద్దు

- లారీల సంఖ్య పెంచాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

చందుర్తి, ప్రభాతవార్త: కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరగా రైస్ మిల్‌కు తరలించాలని, లారీల కొరత లేకుండా చూడాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. చందుర్తి మండలంలోని మర్రిగడ్డ, మల్యాల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌తో కలిసి పరిశీలించారు.



2లో...

# చత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

మొదటి పేజి తరువాయి..

ఈ ఎదురుకాల్పులలో 8 మంది మావోయిస్టులు మృతి చెందగా 12 మందికి తీవ్ర గాయాలు అయినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. కాల్పులు ఇంకా కొనసాగుతుండడంతో మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చునని, గాయాలపాలైన మావోయిస్టులు పోలీసులకు ప్రాణాలతో దొరికే అవకాశం ఉందని ఒక పోలీస్ అధికారి వెల్లడించారు. ఇదిలా ఉండగా చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన్నప్పటికి దండకారణ్యంతో స్పెషల్ పార్టీ డిఆర్‌సి, పారామిలటరీ బలగాలు ఖగార్ ఆపరేషన్ ను కొనసాగిస్తూనే ఉన్నారు. చత్తీస్‌ఘడ్, రెడ్ కారిడార్ ప్రాంతంలో 2024 డిసెంబర్ కల్లా మావోయిస్టుల ఏరివేతల కార్యక్రమాన్ని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. అందులో భాగంగానే ఈ ఆపరేషన్ ఖగార్ కొనసాగుతున్నందని ఇటీవల మావోయిస్టులు విడుదల చేసిన ఒక లేఖలో పేర్కొన్నారు. చత్తీస్‌ఘడ్ లో ఎన్నికలు జరిగిన 11 పార్లమెంట్ స్థానాలకు జూన్ 4న లెక్కింపు ఉండగా ఆ ప్రాంతంలో ఇక్కడ నిత్యం మావోయిస్టులకు, పోలీస్ భద్రతా బలగాలకు జరుగుతున్న పోరులో గిరిజన ప్రాంతాల ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. చత్తీస్‌ఘడ్, నారాయణపూర్, బీజాపూర్, బస్తార్ అటవీ ప్రాంతంలో తీవ్ర



భయానక పరిస్థితులు నెలకొన్నాయి. జరిగిన 31 ఎన్‌కౌంటర్లలో 18 ఎన్‌కౌంటర్లు బూటకమని రెండు రోజుల క్రితం మావోయిస్ట్ బస్తార్ ఏరియా కమిటి కార్యదర్శి ఒక లేఖలో పోలీసుల పై ఆరోపించారు. గురువారం జరిగిన ఎన్‌కౌంటర్ మృతుల వివరాలు పోలీస్ అధికారులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## ధాన్యం తరలింపులో జాప్యం చేయొద్దు

మొదటి పేజి తరువాయి...



ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆయా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు? ఎంత దిగుబడి వచ్చింది ? ఖరీఫ్‌లో ఎంత ? యాసంగిలో ఎంత దిగుబడి వచ్చిందో అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల వసతులపై ఆరా తీశారు. వరి కాకుండా ఇతర పంటలు సాగు చేస్తున్నారా ? అని అడిగి తెలుసుకున్నారు. మర్రిగడ్డ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు, ధాన్యం కాంటాలు, తేమ యంత్రాలు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు



ఉన్నాయా లేవా అని కొనుగోలు కేంద్రాల నిర్వహకులనను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు. లారీల సంఖ్యను పెంచాలని, రైస్ మిల్లుల్లో అన్‌లోడింగ్ త్వరితగతిన చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల మెనేజర్ జితేంద్ర ప్రసాద్, తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంకు అపార నష్టం

మొదటి పేజి తరువాయి..



తడసిన దాన్యాన్ని బస్తాలను రైతులు ఆరబెడుతున్నారు. కేంద్రాలలో ఉన్న దాన్యాన్ని తూకం వేసి కేంద్రాలను పూర్తి చేయాలని కోరుతుండగా అందుకు బిన్నంగా కొనుగోలు కేంద్రానికి దాన్యం తీసుకువచ్చి నెల రోజులైనా తూకం వేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**నెల రోజులు అయినా తూకం వేయడం లేదు**

**రామగిరి శ్రీనివాస్, లొత్తునూర్, రైతు**

లొత్తునూర్ కొనుగోలు కేంద్రానికి దాన్యం



తీసుకువచ్చి నెల రోజులు అవుతుంది. బార్దాన్ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు తూకం వేయలేదు. వాతావరణం చూస్తే ఆందోళన కలిగిస్తుంది. వెంటనే కొనుగోలు చేయాలి.



**ఇరువై రోజుల అవుతుంది**

**కట్ట కాంత్రి,గొల్లపల్లి, రైతు**

గొల్లపల్లి మార్కెట్ యార్డుకు దాన్యం తీసుకువచ్చి ఇరవై రోజులు అవుతుంది. బుధవారం రోజు బార్దాన్ ఇవ్వగా తూకం వేసే వారు లేకపోవడంతో తూకం వేయలేదు. రాత్రి కురిసిన అకాల వర్షానికి దాన్యం మొత్తం తడిసి కొట్టుకుపోయింది. తడిసిన దాన్యాన్ని కొనుగోలు చేయాలి.

## విద్యుత్ షాక్‌తో తల్లీ కూతురు మృతి

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లాలో విషాదం చోటు చేసుకుం. కరెంట్ షాక్ తో తల్లీ కూతుళ్లు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో చోటు చేసుకుం. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఒడిశాకు చెంన విద్యాధర్ బిందానికి ఇద్దరు భార్యలు ఉన్నారు. మొదటి భార్య చింతకుంటలోని ఇటుక బట్టీలోనే ఉంటూ అక్కడే ఆమె కూతురు బాబీ బిందాని(18), కొడుకు దశరథ్ బిందానితో కలిసి ఉంటుం. విద్యాధర్ చిన్న భార్యతో కలిసి వేరే ఇంట్లో ఉంటూ వేరే ఇటుక బట్టీలో పని చేస్తున్నాడు. కాగా, బుధవారం రాత్రి పనులకు వెల్లి వచ్చిన బేని బిందాని ఇంట్లో నిద్రించగా ఉదయమే సమీపంలో ఉండే జగన్నాథ్ అనే వ్యక్తి పనికి పోయేందుకు నిద్రలేపేందుకు వెళ్లాడు.

## పార్వతిబ్యారేజీని పరిశీలించిన సీడబ్ల్యూసీఆర్‌పి బృందం

మొదటి పేజి తరువాయి...





ఈ సందర్భంగా వారు పార్వతిబ్యారేజీ కిందకు వెళ్లి గేట్ల కింద ఉన్న గిడ్డర్లను తనిఖీ చేశారు. అదేవిదంగా పంప్‌హౌజ్‌లో మిషనరీల పనితీరును పరిశీలించారు. బ్యారేజీలోని రెండు గేట్ల వద్ద గిడ్డర్ల దెబ్బతిన్న విషయాన్ని వారు గమనించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారులతో పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ జియో టెక్నికల్ నిపుణులు జెఎస్‌డబ్ల్యూ పార్కర్, జియోఫిజికల్‌నిపుణులు డాక్టర్ ధనంజయ్ నాయుడు, డాక్టర్ ప్రకాశ్ పాలయ్ పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించనున్నట్లు వారు తెలిపారు. వీరివెంట ప్రాజెక్టు అధికారులు ఉన్నారు.

## నిలబడి పనులు పూర్తి చేయించండి

మొదటి పేజి తరువాయి...



గురువారం గంగాధర మండలం రంగారావుపల్లి, ఆచంపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మరమ్మత్తు పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో పనులన్ని మన్నికగా ఉండేలా నాణ్యతతో చేపట్టాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ముందుండి పనులన్ని పూర్తి చేయించాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా టాయిలెట్స్, ఇతర మరమ్మత్తు పనులన్ని జూన్ 12లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల భవనాలకు సంబంధించిన ప్లాస్టరింగ్ నాణ్యతతో చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలల్లో ఉన్న పాత సామాగ్రిని స్థానికంగానే విక్రయించాలని సూచించారు. అధికారులు కూడా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వినయ్ కుమార్, ఎంపీడీవో రాము, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో కొడుకు మృతి

– తండ్రికి తీవ్ర గాయాలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో కొడుకు మృతి చెందడంతో తండ్రికి తీవ్రగాయాలైన సంఘటన జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ గ్రామ శివారు చోటు చేసుకుంది. మండలంలోని బండలింగాపూర్ గండీ హన్మాన్ ఆలయం సమీపంలో గురువారం వేకువ జామున ఎదురురెదురుగా లారీ, కారు ఢీ కొన్న ప్రమాదంలో కొడుకు మహాజన్ అక్షయ్ (19) మృతి చెందగా, తండ్రి మహాజన్ శివరామకృష్ణకు తీవ్ర గాయాల పాలయ్యాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మెట్‌పల్లి పట్టణానికి చెందిన మహాజన్ సాయి అక్షయ్ ఇంటర్మీడియట్ పూర్తి చేయగా కొడుకు ఉన్నత చదువుల కొరకు బుధవారం హైదరాబాద్‌లోని కాలేజీల వివరాల కోసం కొడుకుతో పాటు తండ్రి మహాజన్ శివరామకృష్ణ తన స్వంత కారు ఏపీ 15 బీకే 5454లో ప్రయాణమయ్యారు. అదే రోజు రాత్రి తిరుగు ప్రయాణంలో మెట్‌పల్లికి బయలుదేరగా గురువారం వేకుమజామున బండలింగాపూర్ గ్రామ శివారులోని గండి హన్మాన్ ఆలయం సమీపంలో ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో సాయిఅక్షయ్ అక్కడికక్కడే మృతి చెందగా శివరామకృష్ణకు రెండు కాళ్లు, చేయి విరిగి తీవ్ర గాయాలపాలై రోడ్డుపైన ఉండగా స్థానికులు గమనించి 108కు సమాచారం ఇచ్చారు.





గాయాలపాలైన శివరామకృష్ణను మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించగా శివరామకృష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో నిజామాబాద్ తరలించాలని బంధువులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించిన సాయిఅక్షయ్‌ని ఆర్యవైశ్య ఆధ్వర్యంలో అవార్డు అందుకొని మంచి భవిష్యత్తు ఉన్న సాయిఅక్షయ్ మృతి చెందడంతో, తండ్రి శివరామకృష్ణ గాయాలపాలవ్వడంతో కుటుంబ సభ్యులు, బంధువుల రోజధనలు మిన్నంటాయి. మెట్‌పల్లి పట్టణానికి చెందిన తండ్రి కొడుకులు మేడిపల్లి మండలంలో కారు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన 24 గంటల గడువకముందే మరో సంఘటన జరుగడంపై పట్టణంలో చర్చనీయంశంగా మారింది.

# వివాహిత హత్య కేసులో నిందితుడి అరెస్ట్




మెట్‌పల్లి, ప్రభాతవార్త:

అక్రమ సంబంధం వల్ల భార్యతో గొడవలు జరుగుతున్నాయనే కారణంగానే మమత అనే వివాహితను నిందితుడు అప్సర్ హత్య చేసినట్లు మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు పేర్కొన్నారు. మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో సీఐ నవీన్, ఎస్సై చిరంజీవిలతో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివాహిత హత్యకు కారకుడైనా షేక్ అప్సర్ నిందితున్ని అరెస్ట్ చేసి హత్యకు గల కారణాలను పోలీసులు వివరించారు. పట్టణానికి చెందిన సింగం మమత (38) అను వివాహిత గత కొంత కాలం నుంచి అక్రమ సంబంధాలు ఉన్నవని భర్త గంగాధర్‌తో తరచుగా గొడవలు జరుగుతుండేవి. దీంతో మమత గత నాలుగు సంవత్సరాల క్రితం భర్త గంగాధర్‌తో విడాకులు తీసుకుంది. అనంతరం కొడుకు, కూతురుతో కలిసి వేరుగా పట్టణంలోని రాంనగర్‌లో కిరాయికి ఉంటుంది. పట్టణంలోని సాయిరాం కాలనీకి చెందిన షేక్ అప్సర్‌తో మమతకు అక్రమ సంబంధం ఏర్పడింది. షేక్ అప్సర్ తరుచుగా మమత ఇంటికి వస్తూ ఉండేవాడు. షేక్ అప్సర్‌కు తన భార్యతో గొడవలు జరుగుతున్న వాటికి కారణం మమతనే కారణమని భావించాడు. ఈ నెల 20న అప్సర్ భార్యతో గొడవ పడి మమత ఇంటికి రాత్రి కోపంతో వచ్చాడు. రాత్రంతా మమత అప్షర్‌ల మధ్య గొడవ జరిగింది. అప్సర్ కోపంతో మమతను చున్ని, కేబుట్ వైర్‌తో గొంతు నులిమి, కత్తితో పొట్టలో పొడిచి పరారయ్యాడు. తీవ్ర రక్తస్రావంతో పడిపోయి ఉన్న మమతను ఇంట్లో ఉన్న కూతురు గమనించి 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించారు. వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలు మమత కుమారుడు సింగం గ్రహీత్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశాడు. పోలీసుల దర్యాప్తులో మమతతో షేక్ అప్సర్ కారకుడని తేలింది. గురువారం షేక్ అప్సర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. వివాహిత హత్య కేసును తొందరలోనే చేదించిన సీఐ నవీన్, ఎస్సై చిరంజీవి, పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

# నక్సల్స్ పేరిట బెదిరింపులకు పాల్పడితే చర్యలు

-వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారీ

కోనరావుపేట,ప్రభాతవార్త:

భూముల కొనుగోలు,విక్రయాల్లో నక్సల్స్ పేరిట బెదరింపులకు పాల్పడితే ఉపేక్షించేది లేదనీ, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ తెలిపారు. గురువారం కోనరావుపేటలో ఆయన మాట్లాడుతూ వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామానికి చెందిన కొంపల్లి విజయను మోసం చేయాలనే ఉద్దేశ్యంతో లేని భూమిని ఉన్నట్లు చూపి, రూ.20 లక్షలను కాజేశారని అన్నారు. ఎక్కడ కూడా కబ్జాలో లేని భూమిని రిజిస్ట్రేషన్ చేసి, తదుపరి భూమి హద్దుల విషయమై అడుగగా తప్పించుకోని తిరుగుతూ ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామానికి చెందిన మంత్రి రఘు అనే వ్యక్తి తాను మాజీ నక్సలైట్‌ను అని మరోసారి డబ్బుల విషయమై ఇబ్బందులకు గురిచేస్తే చంపేస్తానని బెదిరింపులకు పాల్పడగా, గతంలోనే రిమాండ్‌కు తరలించామన్నారు. అంతేకాకుండా రఘుకు



మద్దతుగా హైదారాబాద్‌లో నివాసం ఉండే శ్రావణ్‌రావు అనే వ్యక్తి బాధితురాలు విజయను బెదిరింపులకు గురిచేయడంతో ఆమె ఫిర్యాదు మేరకు కేసను నమోదు చేసుకోని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. భూ దందాల విషయంలో నిబంధనలు అతిక్రమించడంతో ఎవరినైనా బెదిరింపులకు పాల్పడితే మాత్రం పోలీస్ ఊరుకోదన్నారు. ఇంకా ఎవరైనా శ్రావణ్‌రావు బాధితులు ఉంటే నేరుగా పోలీసులను సంప్రదిస్తే, బాధితులకు న్యాయం చేస్తామని డీఎస్పీ నాగేంద్ర చారీ అన్నారు.

# అక్రమ మట్టి లారీలు పట్టివేత

రామగిరి-ప్రభాతవార్త

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి లారీలను గురువారం రామగిరి రెవెన్యూ సిబ్బంది పట్టుకున్నారు. అల్లూరు గ్రామ శివారు లోని ప్రభుత్వ భూమి(చెరువు) నుండి అక్రమంగా త్రవ్వకాలు జరిపి ఎలాంటి అనుమతులు లేకుండా రాఘవపూర్ ఇటుక బట్టీలకు మట్టి తరలిస్తున్న ఐదు లారీలను(టిప్పర్) పన్నూర్ గ్రామ శివారులోని జెఎన్టియూ



ప్రధాన రహదారి వద్ద గిర్దవార్ రాజబాబు మరియు రెవెన్యూ సిబ్బంది స్వాదీనం చేసుకున్నారు. అనంతరం అట్టి వాహనాలను రామగిరి పోలీస్ స్టేషన్ కి తరలించినట్టు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# గంజాయి నిందితుడు అరెస్ట్

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం ఆశిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన రేశం ప్రకాష్ (19) అనే యువకుడు చందుర్తి గ్రామ శివారులో రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద గంజాయితో సంచరిస్తుండగా గురువారం పట్టుకొని అరెస్ట్ చేసినట్లు చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ప్రకాష్ ఆశిరెడ్డిపల్లెతోపాటు చందుర్తి ప్రాంతంలో యువకులకు గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో అతని కోసం గాలింపు చేపడుతుండగా, ఎల్లమ్మ ఆలయం వద్ద 0.75 గ్రాముల గంజాయితోపాటు 1881 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ప్రకాష్‌తోపాటు మరో యువకుడు కూడా ఉండటంతో ఆ వ్యక్తి పోలీసులను చూసి పారిపోయినట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా గంజాయిని విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని అన్నారు.

# ఘరానా మోసం

– వేములవాడలో జ్యోతిష్కుడు కుచ్చు టోపీ...

– 2 కోట్లతో పరారీ

– పోలీసులను ఆశ్రయించిన బాధితులు

వేములవాడ, ప్రభాతవార్త.

అధిక వడ్డీలకు ఆశ చూపి అమాయక ప్రజలకు కుచ్చు టోపీలు పెడుతున్న ఘటనలు ఎన్నో జరుగుతున్న ప్రజల్లో మాత్రం మార్పు రావడం లేదు. వేములవాడ పట్టణంలో వ్యాపారాల్లో పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని ఆశ చూపి రెండు కోట్లతో జ్యోతిష్కుడు ఘరానా మోసం చేశాడు. వేములవాడ పాత కూరగాయల మార్కెట్ వీధికి చెందిన ఎర్రం మహేష్ అనే జ్యోతిష్కుడు మార్కండేయకాలనీలో జ్యోతిష్యం పేరిట వ్యాపారాన్ని మొదలు పెట్టాడు. తన దగ్గరికి వచ్చిన వారికి వ్యాపారాల్లో పెట్టుబడి పెడితే అధిక డబ్బులు వస్తాయని పలువురిని నమ్మించి డబ్బులు తీసుకున్నాడు. దాదాపు రెండు కోట్ల రూపాయల వరకు తీసుకొని ఉడాయించాడు. ఇది వరకు తీసుకున్న డబ్బులకు అధిక వడ్డీ ఇస్తూ అందరినీ నమ్మించి మోసం చేశాడు. పోలీసులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పలువురు బాధితుల నుంచి రెండు కోట్ల రూపాయలు వసూలు చేసి పరారయ్యాడు. గత కొద్ది రోజులుగా జ్యోతిష్యం చెబుతున్న రూంకు తాళం వేయడంతో బాధితులకు అనుమానం వచ్చింది. ఫోన్ చేసిన లిఫ్ట్ చయకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు బాధితుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మోసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు.

# కారు - బైక్ ఢీకొని ఒకరికి గాయాలు

శంకరపట్నం, ప్రభాత వార్త:



కారు – బైక్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన శంకరపట్నం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.... శంకరపట్నం మండల పరిధిలోని ఆముదాలపల్లి గ్రామానికి చెందిన పుట్టపాక సమ్మయ్య (47) తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం బయటికి వెళ్ళి వస్తుండగా అంబేద్కర్ భవనం దగ్గర కారు ఢీకొట్టడంతో సమ్మయ్య తలకు బలమైన గాయం తగిలి రోడ్డు మీద పడ్డాడు. అది చూసిన స్థానికులు 108 కు ఫోన్ చేయడంతో సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి, పైలెట్ కాజా ఖలీల్ లు ఘటన స్థలానికి చేరుకోని క్షత్రగాత్రున్ని అంబులెన్స్ లోనికి తీసుకోని ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ హస్పటల్ కు తరలించినట్లు సిబ్బంది తెలిపారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

విద్యుత్ షాక్ తో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని విలాసాగర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పట్టణ సిఐ వరగంటి రవి తెలిపిన వివరాల ప్రకారం.... బుధవారం రాత్రి విపరీతమైన గాలి, వాన వలన ఆ గ్రామానికి చెందిన వేల్పుల శ్రీనివాస్ (43) కు చెందిన ఇంటి సర్వీస్ వైరు లూస్ అయి కిందకు వేలాడుతుండగా గురువారం ఉదయం ఇంటిలోనికి వచ్చే సర్వీస్ వైర్ ను కర్రతో సరిచేసే క్రమంలో సర్వీస్ వైర్ తెగి ప్రమాదవశాత్తు తన మీద పడి కరెంట్ షాక్ వల్ల మరణించాడు. మృతుడి భార్య వేల్పుల మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వరగంటి రవి తెలిపారు.

# రైతులు అధైర్య పడవద్దు

**దాన్యం తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం**

**దాన్యం త్వరితగతిన కొనుగోలు చేయాలి**

**వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి**

**అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దు**

**సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*







అకాల వర్షాలకు నష్టపోతామని రైతులు అధైర్య పడవద్దని తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని అలాగే కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు.ప్రస్తుతం జిల్లాలో వరిదాన్యం కొనుగోల్లు ముమ్మరంగా జరుగుచున్నవి.గత యాసంగి సీజన్‌లో ఈరోజు నాటికి 2,50,427 మెట్రిక్ టన్నుల వరి దాన్యం మాత్రమే కొనుగోలు చేయగా ప్రస్తుతం ఈ యాసంగిలో ఏర్పాటు చేసిన 427 కొనుగోలు కేంద్రాల ద్వారా నేటి వరకు 3,60,547 మెట్రిక్ టన్నుల వరి దాన్యం కొనుగోలు చేసి 598 కోట్ల రూపాయలు 48,529 మంది రైతుల ఖాతాలో జమ చేశామని,గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఇప్పటి వరకు 1,10,100 టన్నుల దాన్యం ఎక్కువగా కొనుగోలు చేయడం జరిగింది.ఇప్పటికీ కొనుగోలు అంచనా ప్రకారం 90 శాతం కొనుగోలు పూర్తి అయినాయి.అలాగే రాష్ట్రంలో అత్యధిక దాన్యం కొనుగోల్లు చేసిన జిల్లాలో మన జిల్లా రెండవ స్థానంలో నిలిచింది. నిజాంబాద్ జిల్లా 4 లక్షల టన్నుల కొనుగోలు చేయగా మన జిల్లాలో ఇప్పటికే 3,60,547 టన్నుల వరిదాన్యం కొనుగోలు చేసి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచామని అన్నారు.గత వారం రోజులు కొనుగోళ్లను పరిశీలిస్తే రమారమి రోజుకు 11,200 మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసి ప్రతి రోజు మిల్లులకి తరలించడం జరిగింది.ఇప్పటి వరకు జిల్లాలో 156 కొనుగోలు కేంద్రాలలో దాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేసుకొని ఇప్పటికే ఆయా కొనుగోలు కేంద్రాలలో దాన్యం సేకరణ పూర్తి చేయడం జరిగిందని,మిగితా కొనుగోలు కేంద్రాల్లో మిగిలి ఉన్న దాన్యాన్ని ఈనెల చివరి వరకు కొనుగోలు పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.అకాల వర్షాలతో దాదాపుగా 15799 క్వింటాళ్ల దాన్యం తడవగా దాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో తడిసిన దాన్యం తరలించుటకు తహశీల్దార్లు,పౌరసరఫరాలు నాయాబ్ తహశీల్దార్లు సహాయక ప్రాజెక్టు మేనేజర్,కమ్యూనిటీ కోఆర్డినేటర్ క్షేత్ర స్థాయి సిబ్బంది ప్రత్యేక అదికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తడిసిన దాన్యం బస్తాలను వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని లారీల కొరత లేకుండా సంబందిత అధికారులు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. వెను వెంటనే తూకం వేసి కొనుగోలు చేసిన దాన్యం సంచులని టార్పాలిన్లతో కప్పి ఉంచాలని కొనుగోలు నిర్వహాకులను సంబంధిత అధికారులను ఆదేశించామని అన్నారు.అకాల వర్షాలకు రైతుల అధైర్య పడొద్దని,తడిసిన ప్రతి గింజనెఉ కొనుగోలు చేస్తామని అలాగే కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియజేయజేశారు.

# కోరుట్ల వార్త

## ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల పెండింగ్ వేతనాలు

**7 నెలల పిఆర్సీ బకాయిలు విడుదల చేయాలి**

**ఎఐటియుసి ఆధ్వర్యంలో డిఎంహెచ్ఓకు వినతి**

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*



జాతీయ ఆరోగ్య మిషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నెలల నుండి జీతాలు ప్రభుత్వం చెల్లించకున్న విదులు నిర్వహిస్తున్న అత్యవసర విభాగాన్ని విస్మరించడం తగదని వెంటనే జీతాలు చెల్లించాలని ఎఐటియుసి జగిత్యాల జిల్లా నాయకులు వెన్న మహేష్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.గురువారం వెన్న మహేష్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఎన్‌హెచ్ఎం,సెకండ్ ఎఎన్ఎంలు కలిసి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మార్చి,ఏప్రిల్ మే నెలలకు సంబంధించి 17 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు చెల్లించలేదని దీంతో పేద తరగతకి చెందిన కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చి పనిచేస్తున్న 17 వేలకు పైగా ఉద్యోగుల కుటుంబాలు నెలసరి జీతభత్యాలతో కాలం వెల్లదీస్తున్నారని,ఇందులో ల్యాబ్ టెక్నిషియన్లు ఎఎన్ఎంలతో సహా 78 రకాల క్యాడర్స్ ఉన్నారని ఇప్పటికైనా మాకు మూడు నెలల జీతాలతో పాటు 7 నెలల పిఆర్సీ బకాయిలు ఇప్పించి ఎన్‌హెచ్ఎం కుటుంబాలను ఆదుకోవాలని మహేష్ డిమాండ్ చేశారు.లేనట్లయితే ఈనెల 25న కమిషనర్ కార్యాలయం ఎదుట దర్నా చేస్తామని మహేష్ హెచ్చరించారు. తిరుమలేష్, చందు, సత్యనారాయణ, గంగాధర్, సంతోష్, సురేష్,మదుకర్,మాదేశి శిరీషా,మరియ,మేరి,శైలజ,పద్మ,శృతి,తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ లెజెండరీ అవార్డుకు ఎస్‌వి.రమణ ఎంపిక

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ హైదరాబాద్ వారి 8వ వార్షికోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందని విశ్వబ్రాహ్మణ సంఘం జగిత్యాల పట్టణ అధ్యక్షులు సంకోజి వెంకటరమణ 2024 సంవత్సరానికి గాను విశ్వకర్మ లెజెండరీ అవార్డుకు ఎంపికయ్యారు.జాతీయ స్థాయిలో 55 మంది సభ్యులను ఎంపిక చేసి పురస్కారాలు అందించాలని నిర్ణయించారని అన్నారు.ఆయా రంగాల్లో విశేష ప్రతిభను కనబరిచి అసమాన కృషితో సమాజ శ్రేయస్సుకై తమ వంతు సేవలందిస్తున్న వారికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ లెజెండరీ అవార్డును ఈనెల 26న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో అందజేయనున్నారు.ఈ అవార్డుకు ఎంపికైన జగిత్యాల జిల్లాకు చెందిన సంకోజి వెంకటరమణ మాట్లాడుతూ నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేసిన విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ హైదరాబాద్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నాపై నమ్మకంతో ఈ అవార్డు ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందని ఉత్సాహంతో మరింత సేవా కార్యక్రమాలు చేపడతానని ఎస్వీ రమణ అన్నారు.అవార్డు రావడానికి సహకరించిన జగిత్యాల జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు టివి సత్యం,జిల్లా కుల పెద్దలకు సహకారం అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జగిత్యాల శాషన సభ్యులు డా.సంజయ్‌కుమార్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,టివి సత్యం,టివి సూర్యం,కళాశ్రీ గుండేటి రాజు,అలిశెట్టి రాజు,కందుకూరి నాగరాజు,పడాల సత్యం,దండే గోవర్ధన్,రామకృష్ణ,తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరగతిన తరలించాలి

**- కలెక్టర్ అరురాగ్ జయంతి**

*రుద్రంగి, మే 23, ప్రభాతవార్త:*



కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరగతిన తరలించాలని కలెక్టర్ ఆరురాగ్ జయంతి అధికా రులను ఆదేశిం చారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ భీఆ్యనాయక్తో కలిసి కలెక్టర్ ఆరురాగ్ జయంతి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు. ఎంత దిగుబడి వచ్చింది, ఖరిఫ్లోలో ఎంత, యాసంగిలో ఎంత దిగుబడి వచ్చిందో అడిగి తెలుసుకున్నారు. వరి కాకుండా ఇతర పంటలు సాగు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తడవకుండా కింద, పైన టార్పలిన్ కవర్ కప్పాలని నిర్వహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లారీల్లో లోడ్ అయిన ధాన్యాన్ని తర్వగా అన్ లోడింగ్ చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి జీతెందర్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తహాశీల్ధార్ శ్రీలత, నాయకులు, రైతులు, సొసైటి సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి సేవలు మరువలేనివి

**ఎఎస్ఐ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రిటైర్డ్ ఎఆర్ ఎఎస్ఐ జగన్మోహన్‌రెడ్డి సేవలు మరువలేనివని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల పట్టణంకు చెందిన రిటైర్డ్ ఎఎస్ఐ ముస్కు జగన్మోహన్‌రెడ్డి కుటుంబాన్ని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించారు.అనారోగ్యంతో బాధపడుతూ జగన్మోహన్‌రెడ్డి మృతి చెందగా గురువారం పట్టణంలోని ఓ ప్రైవేట్ గార్డెన్‌లో జరిగిన 12వ రోజు కార్యక్రమంకు ఎమ్మెల్సీ హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.అనంతరం జగన్మోహన్‌రెడ్డి ఆకస్మిక మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.కాగా జగన్‌మోహన్‌రెడ్డి జగిత్యాల జిల్లాకు ఎస్పీలుగా పనిచేసిన ఇరువురు ఎస్పీలకు ఎఎస్ఐ హోదాలో అంగరక్షకునిగా పనిచేశారు.



# జగిత్యాల వార్త

## గీతాశ్రమంలో వైభవంగా వార్షికోత్సవ వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలం తీగల దర్మారంలోగల గీతాశ్రమంలో వార్షికోత్సవ వేడుకల్ని గురువారం వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణ అబిషేకం,తులసి పూజ,గోపూజ,పంచకుండి యజ్ఞం పూర్ణాహుతి,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామానికి చెందిన భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు హాజరై పూజల్లో పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యజ్ఞ నిర్వాహకులు వేముల రాంరెడ్డి,దేవస్థానం అధ్యక్షులు రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ జంగిల్ ప్రభాకర్,తిరుపతి,ప్రభాకర్‌రావు,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## కృషి పట్టుదలతో సాధించలేనిదేది లేదు

### విద్యార్థిని అభినందించిన మున్సిపల్ చైర్మన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కృషి పట్టుదల ఉంటే సాధించేలేనిదేది లేదని మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మన్ అన్నారు.ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ ఇంజనీరింగ్,అగ్రికల్చర్,ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఇఎపిసెట్ ఫలితాల్లో జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపిసి పూర్తిచేసిన సరిగల్ల శ్రీయ 2009న ర్యాంకు సాధించిన సందర్బంగా జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పుష్పగుచ్ఛం అందించి విద్యార్థిని అబినందించారు.గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ చైర్‌పర్సన్ నివాసంలో కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్బంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలోనూ ఏదో ఒక కోణంలో ప్రతిభ దాగి ఉంటుందన్నారు.ఆయా ప్రతిభను గుర్తించి వారిని ఆ మార్గంలో రాణించేలా ప్రోత్సహాన్ని ఇవ్వడం ప్రతి ఒక్కరి బాద్యత అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్,ప్రిన్సిపల్ గాలిపల్లి ఈశ్వర్ కుమార్ పాల్గొన్నారు.

## రైతులకు మద్దతుగా యువ నాయకుడు తిరుపతి

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో వర్షానికి తడిచిన దాన్యం నిల్వలను బస్తాలను యువ కాంగ్రెస్ నాయకుడు తిరుపతి పరిశీలించాడు.దుక్కి దున్ని నారు పోసుకునే సమయం వచ్చిన దాన్యం తరలించకపోవడం చాలా బాధకరం అని ఈ అకాల వర్షాలతో బిట్లలో పోలిన దాన్యాన్ని సరైన సమయంలో తరలించకపోవడం వలన అకాల వర్షాలతో దాన్యం తడిసి రైతులు చాలా నష్ట పోవాల్సి వస్తుందని,బిట్లలో దాన్యానికి సరైన కాపల లేక విచ్చల విడిగా పశువులు తిరుగుతూ ఆహార దాన్యాన్ని పడుచేస్తున్నాయి.బిట్లలో దాన్యానికి పశువుల భారీ నుండి రక్షణ చర్యలు చేపట్టాలని బిటు ఇంచార్జ్‌కి తెలియజేశారు.అదే విధంగా సాధ్యమైన తొందరగా దాన్యాన్ని తరలించడానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో అధికారులతో మాట్లాడినట్లు తెలియజేశారు.



## నృసింహాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి,ప్రభాతవార్త :



వైశాఖ శుద్ధ పౌర్ణమి పర్వదినం సందర్బంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవాలయంలో గురువారం భక్తుల రద్దీ పెరిగింది.వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించారు.అనంతరం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అదిక సంఖ్యలో రావడంతో దేవాలయ ప్రాంగణమంతా భక్తుల సందడితో కనిపించింది.

## పంచాయతీ రాజ్ కొడిమ్యాల ఎఈ సస్పెన్షన్

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలం పంచాయతీ రాజ్ ఎఈ చంద్రశేఖర్‌ను సస్పెండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా ఎన్నికల నిర్వహణ అధికారి కలెక్టర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈనెల 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పంచాయతీ రాజ్ ఏఈ చంద్రశేఖర్‌ను చొప్పదండి నియోజకవర్గంలోని సెక్టార్ 21 (పోలింగ్ కేంద్రం నెంబర్ 261 నుండి 274 వరకు)కు సెక్టార్ అధికారిగా నియమించారు.ఈ క్రమంలో చంద్రశేఖర్ సెక్టార్ అధికారిగా బాద్యతలను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యం వ్యవహరించారు.దీనిపై వివరణ కోరుతూ ఈనెల 14న సహాయ ఎన్నికల నిర్వహణ అధికారి (ఎఆర్ఓ) సోకాజ్ నోటీసులు ఇవ్వగా చంద్రశేఖర్ ఇచ్చిన సమాదానంతో అధికారులు సంతృప్తి చెందకపోవడంతో సస్పెండ్ చేస్తూ ఎన్నికల నిర్వహణ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

## తడిసిన దాన్యం బస్తాలు మిల్లులకు తరలింపు

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ఆదేశాల మేరకు నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసి ఉన్న తడిసిన దాన్యం బస్తాలను గురువారం మండలంలోని పాశిగామ గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో 1929,స్తంబంపల్లి కొనుగోలు కేంద్రంలోని 1365 బస్తాలను,సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాన్యం బస్తాలు రైస్ మిల్లులకు తరలించారు. తిమ్మాపూర్ సింగిల్ విండో సిఈవో ప్రభాకర్,రైతులు తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ఉచిత భగవద్గీత పఠన శిక్షణా తరగతులు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :




జిల్లా కేంద్రంలోని శ్రీ అయ్యప్ప సేవా సంఘం ట్రస్ట్,గీతా సత్సంగ ట్రస్ట్,గీతా భవన్ జగిత్యాల వారచే ఉచిత భగవద్గీత పఠన శిక్షణ తరగతులు, ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో పాంపట్టి రవీంధర్,గుడికందుల వెంకన్న,కోటగిరి శ్రవణ్‌కుమార్,కోటగిరి కళ,జిడిగె రాము,బండారి లక్ష్మీనారాయణ,దశరథరెడ్డి,మార కైలాసం,సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ కమ్యూటేషన్‌పై స్టే ఉత్తర్వులు

### పంజాబ్ రాష్ట్ర హైకోర్టులో పెన్షన్ కమ్యుటేషన్ పై స్టే వివరాలు

### పెన్షనర్స్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఇటీవల వాట్సాప్ గ్రూపుల్లో పంజాబ్ రాష్ట్రంలో హైకోర్టులో పెన్షనర్ తీసుకున్న కమ్యుటేషన్ కాలపరిమితి తగ్గిస్తూ తీర్పు ఇచ్చారని పోస్టులు పెడుతున్నారు.ఇది వాస్తవం కాదని పెన్షనర్‌కు కమ్యుటేషన్ తదుపరి రికవరీ చేయవద్దని స్టే ఇచ్చినారని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు న్యాయవాది హరి అశోక్‌కుమార్ పెన్షనర్ల సమాచారం కోసం ఇలా వివరించారు.కమ్యూటీషన్‌పై వారి రికవరీ బహుశా 11 సంవత్సరాలు పూర్తయి ఉండవచ్చు.అందువలన తదుపరి రికవరీ పై స్టే ఇచ్చారు.ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం తరపున అడిషనల్ ఎజీ సౌరబ్ కపూర్ ఆఫిడివిట్ వేయడానికి కొంత సమయం కావాలని కోరారు.కోర్టు వారు తదుపరి వాయిదాలోపు వెయ్యమని తెలియజేశారు.ఈ కేసును వాయిదా వేయడం జరిగింది.ప్రస్తుతం రికవరీపై స్టే మాత్రమే ఇచ్చినారు.వాదనల తదుపరి తుది తీర్పు రావాల్సి ఉంది.ఈ స్టే ఆర్డర్ కోర్టుకు వెళ్లిన రామ స్వరూప్ జిందాల్‌కు మాత్రమే వర్తిస్తుంది.

## కాంగ్రెస్ కార్యకర్త హఠన్మరణం

### మృతుని కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయం అందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం చిత్రవేని గూడెంకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త మోస్రం సురేందర్ తీవ్ర అస్వస్థకు గురి కావడంతో జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలిస్తున్న సమయంలో హాస్పిటల్ చేరుకునే సరికి చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారు.తమ కార్యకర్త చనిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వెనువెంటనే మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.సురేందర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని మాట ఇచ్చారు.వారి కుటుంబాన్ని తక్షణ సహాయంగా రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు.కాంగ్రెస్ కార్యకర్తలు అందరు తన కుటుంబ సభ్యులతో సమానం అని కుటుంబంలోని ఒక సభ్యుడును కోల్పోవడం చాలా బాధకరం అని సురేందర్‌లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

## విద్యతోనే మహిళ సాధికారత

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో మహిళా సాధికార బృందం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళా సాధికారత సాద్యమని పేర్కొన్నారు.పురుషులకు దీటుగా మహిళలని రంగాల్లో రాణించాలని సూచించారు.శారీరకంగా,మానసికంగా ధృడంగా తయారవ్వాలని,సఖి 181,1098 చైల్డ్ హెల్ప్‌లైన్ తదితర టోల్‌ఫ్రీ నెంబర్ల గురించి అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు,సుకన్యసమృద్ధి యోజన తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఫీల్డ్ ఆఫీసర్ చిరంజీవి మహిళా సాధికారత కేంద్రం,గౌతమి,(జెండర్ స్పెషలిస్ట్) హిమాశ్రీ,(స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ మహిళలు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన ముత్తయ్యరెడ్డి



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**
మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎలేటి ముత్తయ్యరెడ్డి గురువారం సందర్శించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నారి విద్యార్థులు చిన్నతనం నుండి క్రీడలతో అనుబంధం ఏర్పర్చుకోవాలని కొద్ది కొద్దిగా అథ్లెటిక్స్ వైపు దృష్టి సాధించాలని జిల్లా రాష్ట్ర స్థాయిలలో క్రీడల్లో పాల్గొని విజయం సాధించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ క్రీడల వల్ల విద్యార్థులకు చక్కటి భవిష్యత్తు ఉంటుందని అన్ని రంగాల్లో రిజర్వేషన్లు ఉంటుందని కాబట్టి ప్రతి ఒక్కరూ ఆటలు ఆడాలని కోరారు. వేసవి శిక్షణ శిబిరాన్ని కోచ్ మరిపెల్లి కార్తీక్ ద్వారా విద్యార్థులు చక్కగా నేర్చుకుంటున్నారని కొనియాడారు. ప్రతిరోజు సాయంత్రం క్రీడలు నేర్చుకోవాలని, వివిధ పాఠశాలలో చదివే విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ నెల 31 వరకు మల్యాల, మెట్‌పల్లి నాలుగు సెంటర్‌లలో ప్రతి రోజు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గాజాలీ రాందాస్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**
నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ సహాయ శ్రీనాథ అన్నారు. మండలంలోని పెగడపల్లిలో రైతు వేదిక నందు మండల వ్యవసాయాధికారి నన నాగార్జున ఆధ్వర్యంలో కాల్వశ్రీరాంపూర్, ఓదెల విత్తన ఎరువుల డీలర్స్ కు వానాకాలం ఎరువులు పురుగుమందుల వినియోగ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి పెద్దపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని డీలర్స్ అందరు తప్పకుండా విత్తనాలకు సంబంధించిన రశీదులు దగ్గర ఉంచుకొని రైతులకు మేలు విత్తనాలు అమ్మాలి అని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే



తెలపాలి అన్నారు. డీలర్స్ అందరు రైతులకు అమ్మిన విత్తన రసీదు నమోదు చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఫెర్టిలైజర్ దుకాణం దారులు పాల్గొన్నారు.

# శిక్షణ క్రీడాకారులకు పండ్లు పంపిణీ

**ఇల్లంతకుంట, మే 22, ప్రభాతవార్త:**



ఇల్లంతకుంట మండల కేంద్రంలో వేసవి శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు గురువారం రోజున మానకొండూరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతగిరి వినయ్ కుమారన పండ్లు పంపిణీ చేశారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 25 రోజుల నుండి మండలంలోని 15 సంవత్సరంలలోపు 80 మంది విద్యార్థులకు వేసవిలో వ్యాయామ ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు. కబడ్డీ వాలీబాల్ క్రికెట్ మొదలగు క్రీడలకు సంబంధించిన మెలకువలు విద్యార్థులకు పీఈటీలు సానబాబు శివరాం నరేష్‌లు శిక్షణ ఇస్తున్నారు. అంతగిరి వినయ్ కుమార్ మాట్లాడుతూ యువత చెడు మార్గం వైపు వెళ్లనీయకుండా వారికి వేసవిలో వివిద క్రీడలలో శిక్షణ ఇవ్వడం పట్ల స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహణ కమిటీకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రోజు సంతోష్ శివరాం కీసరి బాబు మామిడి శ్రీను మోజెస్ జనార్ధన్ వెంకటేష్ నవీన్ నిఖిల్ ముఖేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ దోస్తీ మీట్ క్రీడలను ప్రారంభించిన సిఐ సదన్ కుమార్

**ఇల్లంతకుంట, మే 23, ప్రభాతవార్త:**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో దోస్తీ మీట్‌లో భాగంగా మడల యువతకు క్రీడా పోటీలు సాయంత్రం 8 గంటలకు గురువారం రోజున ప్రారంభోత్సవం చేశారు. క్రీడలను సిరిసిల్ల రూరల్ సీఐ సదన్ కుమార్ క్రీడాలను ప్రారంభించారు. దోస్తీ మీట్‌లో కబడ్డీ వాలీబాల్ క్రీడలను యువతకు ప్రవేశపెట్టారు. ఈ క్రీడలకు గాను మండలంలోని 20 జట్లు వాలీబాల్ క్రీడలకు 16 జట్లు కబడ్డీ క్రీడలకు గాను హాజరైనట్టు ఇల్లంతకుంట ఎస్సై ఎల్ రాజు గౌడ్ తెలిపారు. క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా సదన్ కుమార్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత చెడు మార్గం వైపు చూడకుండా క్రీడల వైపు చూడాలని యువతకు పిలుపునిచ్చారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదారుడ్యానికి ఉపయోగపడాయని సీఐ అన్నారు. యువత చదువుతోపాటు క్రీడలలో ప్రావీణ్యం పెంచుకోవాలని తద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. క్రీడాకారులకు సాయంత్రం స్నాక్స్ జ్యూస్ పోలీసు వాఖ వారు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల క్రీడాకారులు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.



# శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**రామగిరి-ప్రభాతవార్త**
మండలంలోని కల్వచర్ల గ్రామంలో 700 సంవత్సారాల నాటి పురాతన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన బ్రహోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు సాగరాచార్యుల ఆధ్వర్యంలో 15 హోమగుండాలు ఏర్పాటు చేసి శ్రీ సుబ్రహ్మణేశ్వర స్వామి, వినాయక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామస్తులు, హనుమాన్ మాలధారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శివరామకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో భజన పాటల కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. అనంతరం ఆలయ రథం వద్ద ప్రత్యేక పూజలు చేసి గ్రామంలోని వాడవాడలకు ఊరేగింపుగా తీసుకెళ్ళారు. ఆ భగవంతుని యొక్క ఆశిస్సులతో గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. రమణారెడ్డి, కొలిపాక సత్తయ్య, రేండ్ల అశోక్, వేముల కనకయ్య, బూస మల్లయ్య, శరణ్య మారుతి, మామిడి హరీష్, అంజి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈదురు గాలుల బీభత్సానికి కూలిన టవర్

## రాజారాంపల్లిలో తప్పిన పెను ప్రమాదం



**ఎండపల్లి, ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహం సమీపంలోని రోడ్డుప్రక్కన గల కొడెదల యాదగిరి బిల్డింగ్‌పైన ఉన్న ఓం ఎయిర్టెల్ టవర్ బుధవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు ఒకసారిగా కూలింది. దీని చుట్టూ పరిసరాల ప్రజలు భయబ్రాంతులకు గురి అయినారు.

# మెట్‌పల్లి వార్త



**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

# ఘనంగా లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

## కళ్యాణోత్సంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**
మెట్‌పల్లి మండలంలోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం గురువారం అంగరంగా వైభవంతగా నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జువ్వాడి కృష్ణారావుకు వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనంతో పాటు తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిపిరెడ్డి అంజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడా శ్రీకాంత్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానందాచారి, మున్సిపల్ కో అప్షన్ సభ్యుడు పన్నాల మాధవరెడ్డి, జీవన్‌రెడ్డి, బందెల అశోక్, పీసు నరేష్, అంబటి హనుమాన్లు, పోడేటి రాజేష్, దూలూరు శంకర్, నాయిని సురేష్, గుజేరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కిసాన్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యుడిగా గడ్డం నవీన్‌రెడ్డి నియామకం



**మల్లాపూర్, ప్రభాతవార్త:**
కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు జిల్లా కిసాన్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యుడిగా గడ్డం నవీన్‌రెడ్డిని నియమిస్తూ నియామక పత్రన్ని జిల్లా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలాల జలపతిరెడ్డి గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు మిట్టపల్లి జీవన్‌రెడ్డి, పుంద్ర లక్ష్మారెడ్డి, నల్ల బాపురెడ్డి, గాజుల రాజారెడ్డి, ఏలేటి లింగారెడ్డి, రామలక్ష్మణ్, కొంపల్లి రాకేష్, గడ్డం అశోక్‌రెడ్డి, ఉప్పులూటి సురేస్, ఎర్ర భూమయ్య, మరిపెల్లి మల్లయ్య, మహ్మద్ రఫీ, సుంకెట్ నారాయణరెడ్డి, రాజం, కోటగిరి ఆనంద్ గౌడ్‌లు, ప్రముఖులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు స్నాక్స్ అందజేత

**రామడుగు ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ శిభిరాన్ని నిర్వహిస్తున్న సుంకే ఆశాలు బర్కత్ అలీలు గురువారం హ్యాండ్‌బాల్ క్రీడాకారులకు స్నాక్స్ అందజేశారు. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లాలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆర్ఐ విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ వేసవి కాల ఉచిత క్రీడా శిభిరం గురించి తెలుసుకుని క్రీడాకారులకు పండ్లు స్నాక్స్ కొరకు వెయి రూపాయల విరాళం అందజేశారు. క్రీడాకారులు ఉచిత శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అట్టహాసంగా కబడ్డీ, వాలీబాల్ పోటీలు





యువత దురలవాట్లకు బానిస కావద్దు

జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో దోస్త్ మీట్

కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించిన

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

యువత మత్తు పదార్థాలకు, మద్యానికి బానిస కావద్దని, యువత కోసం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దోస్తీ మీట్ 2024 కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కబడ్డీ, వాలీబాలల్ క్రీడా పోటీలను జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మద్యానికి బానిసై గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు కావద్దనే ఉద్దేశ్యంతోనే యువత కోసం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి దురలవాట్లకు పాల్పడకుండా ఉంటారని ఆయన తెలిపారు. ఈ క్రీడల వల్ల యువత ఆరోగ్యంగా ఉంటారని, మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయని ఆయన పేర్కొన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ జట్లను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ సిఐ సదన్‌కుమార్, ఎస్ఐ సుధాకర్, క్రీడాకారులు, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.




## గెస్ట్ టీచర్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండలంలోని నేరెళ్ళ గ్రామంలోని (బాలికల) గురుకుల పాఠశాల మరియు కళాశాలల్లో విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాధా ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల స్థాయిలో అయితే గణితం, భౌతిక, రసాయన, జంతు, వృక్ష శాస్త్రాలు, పాఠశాల స్థాయిలో అయితే తెలుగు, సంస్కృతం, ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం, అలాగే పిఈటి వ్యాయామ ఉపాధ్యాయురాలు విషయాలను బోధించేందుకు ఆసక్తి గల అర్హులైన వారు జూన్ 2వ తారీఖున ఉదయం నుంచి పాఠశాలలో డెమోలు తీసుకుంటామని అన్నారు. పాఠశాలకు వచ్చే వారు రిలివెంట్ సర్టిఫికేటు తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులుగా ఎంపికైన వారు 2024-25 విద్యా సంవత్సరం మొత్తం విద్యార్థులకు పాఠాలు బోధించాల్సి ఉంటుందని తెలిపారు.

## క్రీడల వల్ల ఆత్మ విశ్వాసం, స్వీయ క్రమశిక్షణ ఏర్పడుతుంది

– గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ – జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ పోటీలు

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.**



క్రీడల వల్ల ఆత్మ విశ్వాసం, స్వీయ క్రమశిక్షణ ఏర్పడుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన దోస్తీ మీట్ 2024 కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, అదే స్ఫూర్తి నిజ జీవితంలో అలవర్చుకోవాలని అన్నారు. దేశ భవిష్యత్ నేటి యువత చేతిలో ఉంటుందని, చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దనే ఉద్దేశ్యంతోనే కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా జిల్లాలో యువత క్రీడల వైపు ప్రోత్సహించేందుకు, మాధక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐలు రఘుపతి, సదన్ కుమార్, శ్రీనివాస్, ఎస్ఐలు సుధాకర్, రమాకాంత్, సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులున్నారు.

## క్రీడా రంగంలోనూ బంగారు భవిష్యత్

– సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

క్రీడా రంగంలోనూ బంగారు భవిష్యత్ ఉంటుందని సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్ అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల స్థాయి దోస్తీ మీట్ 2024 క్రీడా పోటీలు గురువారం ప్రారంభం అయ్యాయి. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ముస్తాబాద్ ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిరిసిల్ల రూరల్ సిఐ సదన్‌కుమార్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువత శక్తి సామర్థ్యాలను వెలికి తీయడానికి, యువత చెడు అలవాట్ల వైపు దారి మళ్లకుండా, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడంలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు తదుపరి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. క్రీడలు శారీరక దారుఢ్యం, మానసికోల్లాసానికి దోహద పడటంతోపాటు మంచి భవిష్యత్‌కు బాటలు వేసుకునేందుకు క్రీడా రంగంలో అవకాశం ఉంటుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై జీవితాన్ని చిత్తు చేసుకోకుండా సన్మార్గంలో నడవాలని సూచించారు.

## మొదటి రోజు పోటీల్లో విజేతలు వీరే

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల స్థాయి దోస్తీ మీట్ 2024 క్రీడా పోటీలు గురువారం ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు వాలీబాల్ పోటీల్లో విజేతలుగా మోడల్ స్కూల్‌పై ముస్తాబాద్ జట్టు విజయం సాధించింది. అదేవిధంగా బదనకల్‌పై మోరాయిపల్లె, రాంలక్ష్మణపల్లెపై ఆవునూర్, గూడూరుపై కొండపూర్, ముస్తాబాద్ 2పై నామాపూర్ జట్లు విజయం సాధించారు. అదేవిధంగా కబడ్డీ పోటీల్లో ఆటో యూనియన్‌పై బదనకల్ జట్టు, పోతుగల్‌పై రాంలక్ష్మణపల్లి జట్టు విజయం సాధించింది.

## అంగరంగ వైభవంగా రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి తిరు కల్యాణం



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:**

తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి తిరు కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేణుగోపాల స్వామి తిరు కల్యాణ మహోత్సవం ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి కల్యాణ మహోత్సవంను కన్నుల పండువగా జరిగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో రథోత్సవాన్ని ఊరేగించారు. ఇందులో భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## క్రీడలతో యువకులకు మానసిక దృఢత్వం ఏర్పడుతుంది

కోనరావుపేటలో పోలీస్‌శాఖ దోస్తీ క్రీడలు ప్రారంభం

ఎస్సై అంజనేయులు



**కోనరావుపేట, ప్రభాతవార్త:**

క్రీడలతో యువకులకు మానసిక ధృఢత్వంతో పాటు క్రమశిక్షణ అలవడతోందనీ ఎస్సై అంజనేయులు అన్నారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో దోస్తీ క్రీడల పోటీలను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. గ్రామీణ ప్రాంత యువతలో ఉన్న టాలెంట్‌ను వెలికితీసేందుకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా ఈ క్రీడలు పూర్తిగా దోహదపడుతాయన్నారు. మండల స్థాయిలో రాణించిన క్రీడాకారులు, జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు అర్హత సాధిస్తారని అన్నారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించగా, మండలంలోని ఆయా గ్రామాల క్రీడాకారులు ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మినరసింహ స్వామి జయంతి వేడుకలు



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో శ్రీ లక్ష్మినరసింహ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గత పది సంవత్సరాల నుంచి శ్రీనివాస్ శాస్త్రి పంతులు ఆధ్వర్యంలో శ్రీ లక్షిమనరసింహ జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య లక్ష్మినరసింహ స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మి నరసింహ జయంతి కార్యక్రమంలో భాగంగా ఉదయం హరినామ సంకీర్తన, నరసింహ యజ్ఞం, మంగళహారతి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భక్తులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు తదితరులున్నారు.

## ప్రశాంతంగా ఎడ్‌సెట్ పరీక్ష

**రామగిరి-ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఎడ్‌సెట్ పరీక్ష మంథని జెఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ప్రశాంతంగా ముగిసింది.83 శాతం విద్యార్థులు పరీక్ష వ్రాశారు.ఉదయం 150 మందికి 123 మంది,మధ్యాహ్నం 150 మందికి 125 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి తెలిపారు.మధ్యాహ్నం నిర్ణీత సమయం ముగిసే సరికి ఒక విద్యార్థిని ఆలస్యంగా రావడంతో పరీక్ష వ్రాసేందుకు అనుమతి ఇవ్వలేదన్నారు.రామగిరి పోలీస్ బందోబస్తు నడుమ పరీక్ష ప్రశాంతంగా జరిగిందన్నారు.



# ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు ప్రత్యేక చర్యలు

- పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని ఆసుపత్రులు, వైద్య కళాశాలలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ గురువారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ సంచాలకులు, వరంగల్ హెచ్ఆర్డి రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలను విద్యుత్ అధికారులతో కలిసి బుధవారం తనిఖీ చయడం జరిగిందని, సింగరేణి ప్రభుత్వ వైద్య కళాశాలలో 320కెవిఎ జనరేటర్ అందుబాటులో ఉందని, ఏదైనా సాంకేతిక ఇబ్బంది వల్ల విద్యుత్ సరఫరా అవాంతరం ఏర్పడినప్పుడు జనరేటర్‌ను ఉపయోగిస్తున్నట్లు వైద్య కళాశాల వర్గాలు తెలిపారని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యుత్ సరఫరాకు సంబంధించి సమస్య ఉంటే విద్యుత్ అధికారులతో సంప్రదించడానికి ప్రత్యేక వాట్సప్ గ్రూప్‌ను ఏర్పాటు చేస్తున్నామని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని, ఆసుపత్రిలో రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# అద్వాన స్థితిలో ఇల్లంతకుంట రాజన్న సిరిసిల్ల రోడ్డు






**ఇల్లంతకుంట, మే 22, ప్రభాతవార్త:** ఇల్లంతకుంట మండలం నుండి జిల్లా కేంద్రమైన రాజన్న సిరిసిల్లకు వెళ్లే రోడ్డు అద్వాళ్ల పరిస్థితిలో ఉంది. ఇల్లంతకుంట మండలానికి జిల్లా రాజన్న సిరిసిల్ల మండల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధానమైన రోడ్డు దగ్గర రోడ్డు అయిన రహీంఖాన్ పేట మీదుగా వెల్జీపూర్ లక్ష్మీపురం తంగళ్ళపల్లి రోడ్డు. ఈ రోడ్డును 2006లో తంగళ్ళపల్లి నుండి రహీంఖాన్‌పేట మీదుగా అనంతారం వరకు మెటల్ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చారు. అప్పటినుండి ఈ రోడ్డుపై ప్యాచ్ వర్క్‌లే తప్ప పూర్తిస్థాయిలో మరమ్మతులు లేవు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టు పనులు వెల్జీపురం ఓబులాపురం ఎర్ర నర్సుపల్లె అంతగిరి తిప్పాపురం రహీంఖాన్ పేట గ్రామాలలో జరుగుతున్నాయి. భారీ వాహనాల రాకపోకలతో రహీంఖాన్పేట వెల్జిపురం వల్లంపట్ల ఒగులాపురం రోడ్లన్నీ అద్వాన్న స్థితిలోకి మారాయి. ఈ గ్రామాల రోడ్లపై వాహనాలు వెళుతూ ఉంటే దుమ్ము విపరీతంగా లేస్తుంది. ఈ రోడ్డు గుండా వాహనం వెళితే ముక్కుకు గుడ్డ అడ్డం పెట్టుకోవాల్సిందే. దుమ్ము లేవడం వల్ల రోడ్డ వెంబడి ఇళ్లలోని వారికి ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు గురవుతున్నారు. వ్యాధి ఉన్నవారు దగ్గు దమ్ము తీవ్రమై ఈ గ్రామాల ప్రజలు బాధపడుతున్నారు. రోడ్డ బాగు చేయరా అంటే ప్రాజెక్టు పనులు అయిన తర్వాత చేస్తారట అని ఆయా గ్రామ ప్రజలు వాపోతున్నారు. రహీంఖాన్ పేట వెల్జిపురం ఎర్ర నర్సుపల్లి లక్ష్మీపురం తంగళ్ళపల్లి వరకు గల 15 కిలోమీటర్ల రోడ్డును డబల్ రోడ్డుగా మార్చడానికి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 2021లో నిధులు మంజూరు అయినవి. వెల్జిపురం గ్రామ చివర నుండి గండి పోచమ్మ వరకు డబల్ రోడ్డు నిర్మాణం పూర్తయింది. కాగా మిగతా రోడ్డును వదిలిపెట్టారు. కారణం ప్రాజెక్టు వాహనాలు ఈ గ్రామాల రోడ్డు గుండా వెళ్లడం వల్ల రోడ్డు చెడిపోతుందన్న ఉద్దేశంతో ప్రాజెక్టు పనులు పూర్తయిన తర్వాతనే రోడ్డు నిర్మాణం జరుగుతుందట అని ప్రజలు అనుకుంటున్నారు. గండి పోచమ్మ దాటిన తర్వాత తంగళ్ళపల్లి వరకు ఉన్న రోడ్డు వాహనదారులకు నరకం చూపెడుతుంది. అడుగడుగునా బ్రేకులు వేస్తూ వెళ్లాలి. ఈ దారి గుండా వాహనం నడపాలంటే సర్కస్ ఫీట్లు గుర్తుకొస్తాయని వాహన చోదకులు అంటున్నారు. తారు రోడ్డు పోయి మట్టి తేలడంతో వాహనాలు వెళితే దుమ్ము తీవ్రత అధికంగా ఉంటుంది. ఎదురుగా ఒక వాహనం వస్తే పక్కకు తప్పుకొని వెయిట్ చేయాలి తప్ప సైడ్ నుండి పోవడానికి వీలు లేకుండా రోడ్డు పాడైపోయి ఉంది. రహీం ఖాన్ పేట నుండి వెల్జిపురం గ్రామ చివర వరకు రోడ్డంతా మట్టి తేలి భారీ వాహనాలు వెళితే దుమ్ముతో రోడ్డు నిండిపోతుంది. వెనక వెళ్లేటు వీలర్ వాహనదారులు దుమ్ముకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్య దృష్టి రోడ్డును వెంటనే డబల్ రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టేలా నాయకులు అధికారులు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇక ఇల్లంతకుంట నుండి సిద్దిపేట వెళ్లే రోడ్డు మండల పరిధి వరకు అధ్వాన్నంగా ఉన్నా సిద్దిపేట జిల్లా సరిహద్దు నుండి రోడ్డు బాగానే ఉంటుంది. ఇల్లంతకుంట నుండి గాలిపెల్లి మీదుగా కరీంనగర్ వెళ్లే రోడ్డు కూడా అంతంత మాత్రమే ఉంటుంది. ఇల్లంతకుంట నుండి జిల్లెల్ల వరకు గల సింగిల్ రోడ్డును ఎన్నికల ముందు రోడ్డుపై మరో వరుస తారు పోశారు. మండల కేంద్రం నుండి జిల్లాను కలుపుతూ డబుల్ రోడ్డు ఉండాలనే ఆశయం ఇల్లంతకుంట మండలానికి నెరవేరడం లేదు. ఇల్లంతకుంట మండలంలో ఎస్సీ కాలనీ నుండి వంతడుపుల మీదుగా కరీంనగర్ వెళ్లే రోడ్డు ఒక్కటి మాత్రమే డబల్ రోడ్డు. మండలంలో ఉన్న మిగతా రోడ్లన్నీ సింగిల్ రోడ్లే. ప్రాజెక్టు పనులు పూర్తి కావాలి రోడుడన పోయాలి అని చూడకుండా ప్రజల అవసరాల దృష్ట్యా నాయకులు అధికారులు రోడ్ల మరమ్మతుకు నిధులు కేటాయించాలని డబల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయించాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఎన్‌హెచ్ఎం, ఎఎన్ఎంల ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి

జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్‌కు వినతి

పది రోజుల్లోగా వేతనాలిస్తామని కమిషనర్ హామీ

జగిత్యాలలో జిల్లా వైద్యాధికారి వినతిపత్రం అందజేత

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రావాల్సిన మార్చి,ఏప్రిల్,మే మొత్తం 3 నెలల వేతనాలతో పాటు 7 నెలల పిఆర్సీ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఎఎన్ఎం,ల్యాబ్ టెక్నీషియన్స్,ఫార్మసిస్ట్,డ్రైవర్స్ వివిధరకాల క్యాడర్‌లకు సంబంధించి జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కవ్వం లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశామని ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పడాల మమత తెలిపారు.3 నెలల వేతనాలు,7 నెలల పిఆర్సీ బకాయిలు చెల్లించాలని ల్యాబ్ టెక్నీషియల్ ఎఎన్ఎం,ఫార్మసిస్ట్ ,డ్రైవర్ల విభాగాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్ణన్‌ను కలిసి గురువారం హైదరాబాద్‌లో వినతి పత్రం ఇచ్చామని పడాల మమత తెలిపారు.ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరు పేద మధ్య తరగతికి చెందిన వారే ఉన్నామని అన్నారు.గత మార్చి,ఏప్రిల్,మే 3 నెలల వేతనాలు అందకపోవడంతో పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.దినసరి నెలసరి ఖర్చులు చెల్లింపులు చేయలేక కుటుంబ పోషణ కష్టతరంగా మారిందన్నారు.కమిషనర్ కర్ణన్ సానుకూలంగా స్పందించి పది రోజుల్లోగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఇస్తామని,ఎరియర్స్ కు సమయం పడుతుందని చెప్పారని మమత వివరించారు.అలాగే జగిత్యాల జిల్లాలో ఎఐసియుసి నాయకులు వెన్న మహేష్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి వేతనాలు,పిఆర్సీ బకాయిలు చెల్లించాలని కలెక్టరేట్‌లో వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్‌ల సంఘం పక్షాన శంకర్‌డ్రైవర్ల పక్షాన రాంరెడ్డి ల్యాబ్ టెక్నీషియన్లు, తిరుమలరెడ్డి, సమీ, ఆనంద్, పందిరి, రాజశేఖర్, రాణి, నర్సింహ, ఎఎన్ఎంలు అనురాధ, ధనలక్ష్మి, మాదేశ్ శిరీషా, మేరి, మరియ, శైలజ, పద్మ, శృతి, చందు, సత్యనారాయణ, సంతోష్, సురేష్, గంగాధర్, తిరుమలేష్, వివిధ క్యాడర్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న కోలేటి దామోదర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** వ్యాస పూర్ణిమ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంను గురువారం తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను చల్లంగా చూడాలని శ్రీవారిని ఆయన వేడుకున్నారు.

## రోడ్డుపై అక్రమ నిర్మాణ షెడ్ తొలగించాలి




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణం శాంతి నగర్ శ్రీ కోదండ రామాలయం ముందు పాత రైల్వే గేట్‌కు వెళ్లే తారు రోడ్డుపై నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న షెడ్ నిర్మాణాన్ని తొలగించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్, మున్సిపల్, ఆర్అండ్‌బి కార్యాలయాల్లో ఫిర్యాదు చేసినట్లు పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో వెల్లడించారు. రోడ్డుపై షెడ్ నిర్మాణం వల్ల ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పద్మ, సత్యవతి, అలివేణి, రమణ, సునీత, అరుణ, అంజలి, దేవిక, రాధ, హారిక, విజయ, పోశం, రాజయ్య తదితరులున్నారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమరాలు దోహదం

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - సిసి కెమరాలను ప్రారంభించిన ఎస్పీ



**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త:** నేరాల నియంత్రణకు సిసి కెమరాలు దోహద పడుతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డిపేటలో ఏర్పాటు చేసిన సిసి కెమరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సిసి కెమరాలను ప్రారంభించి మాట్లాడారు. సిసి కెమరాలు ద్వారా నిరంతరం నిఘా ఉంటుందని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు సిసి కెమరాలు దోహద పడుతాయని, తద్వారా సిసి కెమరాలు ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో నేరాలను నియంత్రించవచ్చని అన్నారు. సిసి కెమరాల ఏర్పాటులో వ్యాపారులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐలు రఘుపతి, సదన్ కుమార్, శ్రీనివాస్, ఎస్ఐలు సుధాకర్, రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

## రైతులకు అవగాహన

**కొడిమ్యాల,ప్రభాతవార్త :** కొడిమ్యాల మండలం రామకృష్ణాపూర్ గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.వాణి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న వానాకాలంకు సంబంధించిన ముందస్తుగా రైతులకి అవగాహన కల్పించారు.మట్టి నమూన సేకరణ విత్తన శుద్ధిపై పలు విషయాలపై రైతులకు వివరించారు.విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు నమ్మకమైన డీలర్ వద్దనే కొనాలని నకిలీ విత్తనాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.వరి కొయ్యలను కాల్చకుండా భూమిలోనే కలియ దున్నాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పార్లపల్లి జ్యోతి,ఎఈవోలు మంజుల శ్రీనివాస్,గ్రీష్మ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ టార్గెట్‌లను సకాలంలో పూర్తి చేయాలి

**- రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ ప్రత్యేక కమిషనర్ బి.షఫియుల్లా**
**- ఉపాధి హామీ పనులపై ఎంపిడిఓలు, సంబంధిత అధికారులతో సమీక్షించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రత్యేక కమిషనర్**




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రత్యేక కమిషనర్ బి.షఫియుల్లా అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లాకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రత్యేక కమిషనర్ బి.షఫియుల్లా సమీకృత జిల్లాకలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రత్యేక కమిషనర్ బి.షఫియుల్లా ఉపాధి హామీ పనుల లక్ష్యాలు, లేబర్ టర్న్ ఔట్, మొక్కల పెంపకం వివరాలు, స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు తదితర వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర పంచాయతీ ప్రత్యేకకమిషనర్ బి.షఫియుల్లా మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ఉపాధి హామీ పని ప్రదేశాల వద్ద కూలీల కోసం అవసరమైన కనీస వసతులు కల్పించాలని అన్నారు. ప్రతి మండలానికి ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను పర్తి చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇతర అధికారుల సమన్వయంతో పని చేసి లేబర్ టర్న్ ఔట్ పెంచాలని అన్నారు. ఉపాధి హామీ పనులలో 60శాతం వరకు వ్యవసాయ ఆధారిత వసతుల కల్పన పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రతి మండలానికి ఫార్మ్ పాండ్స్, ఫిష్ పాండ్స్, హార్టికల్చర్ అభివృద్ధి, నర్సరీ ప్లాంటేషన్, భూమి లెవలింగ్ పనులు మొదలగు లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మానవాళి జీవనానికి మొక్కల పెంపకం అత్యంత అవసరమని, ప్రస్తుతం పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పుల వల్ల మనం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. మొక్కలను పెంచడం వల్ల భవిష్యత్ తరాలను సంరక్షించగలుగుతామని అన్నారు. మొక్కల పెంపకం కోసం అనువైన స్థలాలను ముందుగానే గుర్తించి, ఉపాధి హామీ పనుల కింద గుంతల తవ్వకం పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, జిల్లా పరిషత్ సిఈవో నరేందర్, స్టేట్ ప్రోగ్రాం మెనేజర్ మురళీ, ఎంపిడిఓలు, మండల పంచాయతీ అధికారులు, ఎపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# కరీంనగర్ వార్త

## ఎస్.యూ ఇంచార్జీ విసిగా బాధ్యతలు స్వీకరించిన సురేంద్ర మోహన్



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం(ఎస్.యూ) ఇంచార్జి వైస్ ఛాన్సలర్(విసి)గా బాధ్యతలు కే.సురేంద్ర మోహన్ స్వీకరించినట్లు గురువారం ఒక ప్రకటనలో యునివర్సిటీ అధికారులు తెలియజేశారు. బుధవారం ఇంచార్జి వైస్ ఛాన్సలర్‌ను రాష్ట్ర సచివాలయంలో రిజిస్ట్రార్ ఆచార్య వరప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రసాద్, ఫైనాన్స్ ఆఫీసర్ రవీందర్‌లు కలిసి పుష్పగుచ్ఛం అందించి, అభినందనలు తెలిపారు. సురేంద్ర మోహన్ ప్రస్తుతం రాష్ట్ర మైన్స్ అండహ జియాలజీ విభాగానికి కార్యదర్శిగా ఉన్నారు. విశ్వవిద్యాలయ స్థితిగతులను అడిగి తెలుసుకొని, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపినట్లు ఆ ప్రకటనలో చెప్పారు.

# సింగరేణి సిఅండ్‌ఎండితో ఆస్ట్రేలియా ట్రేడ్, ఇన్వెస్ట్మెంట్ కమిషనర్ భేటీ



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ రానున్న ఐదేళ్లలో నిర్దేశించుకున్న వంద మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనకు అవసరమైన ఆధునిక మైనింగ్ టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక విషయాల్లో సహకారం అందించే విషయంలో ఆస్ట్రేలియా దేశ ట్రేడ్, ఇన్వెస్ట్మెంట్ కమిషన్ డెనిస్ ఈటెన్ సంస్థ సిఅండ్‌ఎండి ఎన్.బలరాంతో గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి సిఅండ్‌ఎండి ఎన్.బలరాం మాట్లాడుతూ ప్రస్తుతం సింగరేణిలో ఉపయోగిస్తున్న సాంకేతికత, ఈ ఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి, రవాణా, టర్నోవర్, సంస్థ వృద్ధి రేటును వివరించారు. అలాగే బొగ్గు ఉత్పత్తితోపాటు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్, సోలార్ రంగాల్లోకి విజయవంతంగా అడుగు పెట్టిందని వివరించారు. వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోని అవకాశాలను పూర్తిగా పరిశీలిస్తున్నటుల తెలిపారు. గతంలో ఆస్ట్రేలియా దేశానికి చెందిన సింటార్స్ తదితర సంస్థలతో మైనింగ్, రక్షణ, సాంకేతిక విషయాల్లో సేవలు స్వీకరించిన విషయాన్ని గుర్తు చేశారు. సింగరేణిలో అమలవుతున్న సాంకేతికతను, సంస్థ చేపడుతున్న నూతన వ్యాపార విస్తరణ చర్యలను స్వయంగా చూసేందుకు నవంబర్‌లో ఆస్ట్రేలియా బృందం సింగరేణి ప్రాంతంలో పర్యటించనుందని ఆస్ట్రేలియా కమిషన్ డెనిస్ ఈటెన్ వివరించారు. ఈభేటీలో ఆస్ట్రేలియా కమిషనర్‌తోపాటు బిజినెస్ డెవలప్‌మెంట్ మెనేజర్ రామకృష్ణ దస్తాల ఉన్నారు.

## పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా సాగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కొత్తపెల్లి తహసీల్దార్ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అల్ఫోర్స్ జూనియర్ కళాశాల కొత్తపల్లి(ఈ-టెక్నో), అల్ఫోర్స్ జూనియర్ కళాశాల(బాలుర హాస్టల్) జగిత్యాల రోడ్ కొత్తపల్లి కేంద్రాల్లో పరీక్షలు జరగనున్న దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో, చుట్టుపక్కల, పరీక్షలు పూర్తయ్యే వరకు(200) మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 24 నుండి జూన్ 1 వరకు ఉదయం 9 గంటల నుండి పరీక్షా కేంద్రాల చుట్టూ నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు సంచరించడం ఊరేగింపులు నిర్వహించడం నిషేధమని వివరించారు. కొత్తపల్లి మండల పరిధిలోని 9 గంటల నుంచి 12 గంటల, 2:30 గంటలు, 5:30 గంటల వరకు ఇంకా పరీక్షా కేంద్రాల నుండి(200) మీటర్ల పరిధిలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్‌లను పరీక్షా ప్రక్రియ సమయంలో మూసి ఉంచాలని తహసీల్దార్ కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 24 నుండి జూన్ 1 వరకు కొత్తపల్లి మండల పరీక్షా కేంద్రాలలో అమలులో ఉంటాయని తెలిపారు.

# రామగుండంలో రేషన్ దుకాణాల నిర్వహణ లోపం

**- నల్ల బజారుకు తరలుతున్న తెల్ల బియ్యం**
**- తాజాగా ఓ డీలర్‌కు భారీగా ఫైన్ వేసిన నిఘా విభాగం**
**- అనారోగ్యం సాకుతో సెలవులు - రెండు దశాబ్దాలైన విచారణలుండవు**
**- నచ్చిన వారికి ఇన్‌ఛార్జిల పేరుతో దుకాణం అప్పగింత**
**- 10 నుంచి 15 దుకాణాలకు డీలర్స్ లేరు**
**పరపతి గల వారికి కేటాయింపులు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ రేషన్ షాపుల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కనిపిస్తుంది. మొత్తం కార్పొరేషన్ పరిధిలో దాదాపు 74 వరకు రేషన్ దుకాణాలున్నాయి. ఇందులో సుమారు 10 నుంచి పది హేను దుకాణాలకు డీలర్ లేకుండానే షాపులు నిర్వహిస్తున్నారు. వీరు ఏదో అనారోగ్యం కారణంతో సెలవులు పెట్టడం సదరు రెవెన్యూ అధికారులు మరో డీలర్‌కు ఆ షాపులు కేటాయించిన ఉధంతాలున్నాయి. అయితే ఈ అనారోగ్యంతో సెలవుల్లో ఉన్న డీలర్ ఎన్ని సంవత్సరాలు గడుస్తున్న ఇక ఆ దుకాణాలు అధికారికంగా తాత్కాలికంగా కేటాయించిన డీలర్ సంవత్సరాల తరబడి ఆ షాపులు నిర్వహిస్తున్నారు. ఇలా ఒక్కొక్క షాపులు నిర్వహించాల్సిన డీలర్ రెండు షాపులు అది కాకుండా సంవత్సరాల తరబడి తాత్కాలికంగా నిర్వహించడం వలన డీలర్‌లలో రేషన్ కోటా పెరగడం వలన ఇక్కడ చౌక ధరల బియ్యం పక్క దారి పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇలాగే కాకుండా అధికారులు సరైన సమయంలో నిఘా అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహిస్తే పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందినట్లు ఉంటుందని కొందరు భావిస్తున్నారు. ఒక రేషన్ డీలర్ అనారోగ్యంతో తాత్కాలికంగా సెలవులు తీసుకొనికొందరు అయితే దాదాపు ఇరవై సంవత్సరాల పాటు తాత్కాలికంగా కేటాయించిన షాపులు అలాగే కొనసాగుతున్నాయంటే సంబంధిత అధికారులు ఏ స్థాయిలో పట్టించుకుంటున్నారో అర్థం అవుతుంది. సుదీర్ఘ కాలం తరువాత గత ప్రభుత్వం రేషన్ డీలర్లకు కమిషన్ కూడా కొంత మేరకు పెంచింది. సుదీర్ఘ కాలం సెలవుల్లో ఉన్న డీలర్ నిర్వహణపై సంబంధిత అధికారులు విచారణ జరిపి అవసరమైతే కొత్త డీలర్‌లను నియామకం చేస్తే మరికొందరు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని మరికొందరు భావిస్తున్నారు. అధికారులు నిఘా వ్యవస్థ మరింత పెంచితే ప్రభుత్వం ఆశించిన స్థాయిలో పేద ప్రజలకు లాభం జరుగుతుందని పలువురు భావిస్తున్నారు. నిఘా అధికారులు ఇటీవల జరిపిన దాడులలో కొందరు డీలర్‌లు అడ్డదారులు ఆశ్రయించినట్లు బట్ట బయలైంది. అందులో ఒక వ్యాపారికి పెద్ద మొత్తంలో జరిమానా విధించారు. ఎన్ని దాడులు జరిపిన ప్రభుత్వబియ్యం పక్క దారులు పడుతున్నట్లు తెలుస్తుంది.



## ఆకట్టుకుంటున్న చిరుతల రామాయణం ప్రదర్శనలు

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండల కేంద్రంలో గత రెండు రోజులుగా భక్త మార్కండేయ కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చిరుతల రామాయణం కళా ప్రదర్శన పలువురిని విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. స్థానిక రాగుల రవీందర్ గత ఆరు నెలలుగా రామాయణం పై 30 మంది యువకులతో శిక్షణ అందించి కళా ప్రదర్శన నిర్వహిస్తున్నారు. రామాయణ భాగంలో దశరథ మహారాజు, రామలక్ష్మణుడు, భరత శత్రుజ్ఞులు, సీతా దేవి, ఆంజనేయ స్వామి, తదితర పాత్రలో కళాకారులు తమ అద్భుతమైన ప్రదర్శన అందించి పలువురిని ఆకట్టుకున్నారు. సినీ రంగంలో వివిధ పాత్రలకు దీటుగా నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. మల్యాల, సర్వాపూర్, ముత్యంపేట, జగిత్యాల, కోదూరు, కరీంనగర్ కు చెందిన పలువురు కళాకారులు ఇందులో పాల్గొంటున్నారు.



# ప్రజాపాలన డాటా ఎంట్రీ డబ్బులు ఇప్పించండి

చిగురుమామిడి, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆరు గ్యారంటీల అమలులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రజల వద్ద నుండి గ్రామాల వారిగా ప్రజాపాలన ధరఖాస్తులు తీసుకున్న విషయం విధితమే. అయితే తీసుకున్న ధరఖాస్తుల్లో ఉన్న వివరాలను నిక్షిప్తం చేయటానికి మండల ఉన్నత అధికారులు డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించి వారిచే డాటా ఎంట్రీ చేయించి వివరాలు జిల్లా ఉన్నత అధికారులకు పంపి చేతులు దులుపుకున్నారు. ప్రతి ఎంట్రీకి ఇంత అమౌంట్ అని చెప్పి పనిచేయించుకున్నారని, అట్టి అమౌంట్ సుమారు రెండు లక్షల వరకు ఉంటుందని, అందులో ఇప్పటి వరకు రూపాయి కూడా ఇవ్వలేదని ఆపరేటర్లు గురువారం రోజున ప్రభాతవార్తతో అంటున్నారు. అయిదు నెలలు గడుస్తున్నా దాదాపు 40 మంది వరకు డాటా ఎంట్రీ చేసిన ఆపరేటర్లకు ఇవ్వాల్సిన అమౌంట్ ఇవ్వలేదని, ఇట్టి విషయాన్ని కనీసం పట్టించుకునే వారు కూడా లేకపోవడం బాధాకరం అని, అదిగో, ఇదిగో వస్తాయి డబ్బులు అంటూ కాలయాపన చేస్తున్నారని సదరు ఆపరేటర్లు ఆవేదన చెందుతున్నారు. చిగురుమామిడి మండల వ్యాప్తంగా 40మంది ఆపరేటర్లు 14,046 ప్రజాపాలన ధరఖాస్తుల సమాచారాన్ని ఎంట్రీ చేసినట్టు తెలిసింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజాపాలన ధరఖాస్తుల డాటా ఎంట్రీ చేసిన ఆపరేటర్లకు వెంటనే డబ్బులు ఇప్పించాలని వారు కోరుతున్నారు.

# వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి గరుఢసేవా మహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో గురువారం శ్రీ వేణుగోపాలస్వామి గరుఢసేవా మహోత్సవం అత్యంత వైభవంగా కన్నులపండువగా సాగింది. గత శుక్రవారం నుండి మొదలయిన స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయం నుండి భయల్దేరిన స్వామివారిని గరుఢసేవపై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి గరుఢసేవా మహోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళహారతులు, కట్నకానుకలు సమర్పించారు. అనంతరం తెల్లవారిజామున స్వామివారి రథోత్సవం జరుగనుంది. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గ్రామంలో జాతర సందడి నెలకొనివుంది. స్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ నాగపురి



శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు దేవాలయ కమిటి గ్రామస్తులు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

## ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ మైదానంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ పోటీలను ఎస్సైతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆటలలో కూడా రాణించాలని కోరారు. క్రీడలు మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉల్లాసాన్ని కల్గిస్తాయని ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడలలో కూడా



రాణించాలన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సై రామ్మోహన్‌తో పాటు పోలీస్ సిబ్బంది క్రీడాకారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నే సమర్థుడు

గూడూరు, మే 23, ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తన గళం వినిపిస్తూ గత పదేళ్ల బిఆర్ఎస్ నిరంకుశ, అప్రజాస్వామిక పాలనపై గళమెత్తిన జర్నలిస్టు తీన్మార్ మల్లన్నే ఎమ్మెల్సీ గా సమర్థుడు, అర్హుడని, విద్యావంతులు భారీ మెజారిటీతో ఆయనను ఈ ఎన్నికల్లో గెలిపించి శాసనమండలికి పంపించాలని పిసిసి ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ కపిలవాయి దిలీప్‌కుమార్, ఏఐసిసి స్పోక్స్‌మన్ కత్తి వెంకటస్వామిలు అన్నారు. గూడూరులో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు పళ్లెంలో పెట్టి అప్పగిస్తే పదేళ్లలో అధికారం చెలాయించిన బిఆర్ఎస్‌పార్టీ అన్ని రకాలుగా దోచుకుందని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. ముఖ్యంగా విద్యావంతులైన నిరుద్యోగ యువత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఉద్యోగాల కల్పనలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరు వల్ల రాష్ట్రంలో 28 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగావకాశాలు లేక మిగిలిపోయారన్నారు. రాష్ట్రంలో అధికారం చెప్పటిన కొద్ది నెలల్లోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పారదర్శక పాలనను అందిస్తున్నదని 2 లక్షల ఉద్యోగాలకు జాబ్ క్యాలండర్



ప్రకటించి ఇప్పటికే 30వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన ఉద్యోగ నియామకాలపై దృష్టి సారించనుందని అన్నారు. ప్రజా వ్యతిరేక పాలకులుగా ఉన్న బిఆర్ఎస్, బిజెపిలకు ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కులేదని అన్నారు. సమర్థుడైన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ, నాయకులు మేకల వీరన్న, పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న, పెసరి శివ, శేఖర్‌రెడ్డి, కుమారస్వామి, యాకాంబరం, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నారు

గూడూరు, మే 23, ప్రభాతవార్త

గూడూరు మండలంలోని మద్యం దుకాణాల్లో మద్యం అందుబాటులో ఉంచకుండా బెల్టు షాపులకు అధిక ధరలకు విక్రయిస్తూ వినియోగదారులను దోచుకుంటున్నారని బిజెపి మండల అధ్యక్షుడు గుండబోయిన మల్లేష్ ఆరోపించారు. ఈమేరకు గూడూరు ఎక్సైజ్ సిఐకి గురువారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసారు. అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గూడూరులోని మద్యం దుకాణాల్లో మద్యం, బీర్లు ఎక్కువగా స్టాక్ ఉంచకుండా బెల్టు షాపులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని, సిండికేట్‌గా మారి దుకాణాల్లో మద్యం దొరకకుండా చేస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల బెల్టు షాపుల్లో అధిక ధరలు పెట్టి మద్యం కొంటున్న వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారని, దీనిపై ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

హుజూరాబాద్ వార్త

# కోరం లేక మండల సభ వాయిదా

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి గురువారం తెలిపారు. కాగా 13 మంది ఎంపిటిసి సభ్యులకు గాను వైస్ ఎంపిపి రాయిశెట్టి లత తో పాటు మరో ఇద్దరు ఎంపిటిసిలు హజరయ్యారు. దీంతో కోరం లేక వాయిదా పడింది. త్వరలో సర్వసభ్య సమావేశం ప్రకటించనున్నట్ల ఆమె తెలిపారు.

# నిజాయితీ చాటుకున్న చికెన్‌షాప్ యజమానులు

కేసముద్రం, మే 23, ప్రభాతవార్త



కేసముద్రంలో చికెన్ దుకాణం నిర్వహిస్తున్న బనిశెట్టి వెంకటేష్ దంపతులు తమ నిజాయితి చాటుకొని పులువురి మన్ననలు పొందిన సంఘటన గురువారం జరిగింది. వీరు నిర్వహిస్తున్న చికెన్ దుకాణం వద్దకు వచ్చిన ఓ వినియోగదారుడు తిరిగి వెళుతున్న క్రమంలో దుకాణం సమీపంలో రోడ్డుపై తమ మనీ పర్సు పోగొట్టుకున్నారు. దుకాణం నుండి ఇంటికి వెళుతున్న వెంకటేష్ భార్య విజయ ఆ పర్సును గమనించి తీసి చూడగా అందులో రూ.5వేలు నగదు ఉన్నట్లు గుర్తించి వెంటనే భర్తకు ఈ విషయం తెలిపింది. దుకాణంలో ఉన్న సిసి కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించి ఆ పర్సు తమ దుకాణం వద్దకే వచ్చిన కస్టమర్‌దని గుర్తించి పర్సులో లభించిన వివరాల ఆధారంగా వారికి ఫోన్ చేసి పిలిపించి ఆ పర్సును, డబ్బును వారికి తిరిగి అందజేసారు. కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు సమక్షంలో డబ్బును వారికి అందజేసారు. పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు అందిస్తున్న వెంకటేష్ దంపతులను పలువురు అభినందించారు.

# గంజాయి విక్రయదారుడు అరెస్ట్

భూపాలపల్లి, మే23, ప్రభాతవార్త

భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేటికే 5 ఇంక్లయిన్ ఆర్చీ వద్ద నమ్మదగిన సమాచారం మేరకు సీఐ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ దాసరి సుధాకర్ మరియు సిబ్బంది వాహనాలను తనిఖీ చేపట్టారు. టిఎస్ 24సి2236 నెంబర్ గల గ్లామర్ బండిపై వస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా అతనిని పట్టుకొని విచారించగా అతడి నుండి 1కేజీ 100 గ్రాముల ఎండు గంజాయి లభించగా అతడు కమలాపురం మండలం శనిగరం గ్రామానికి చెందిన నిగ్గుల రాజు నుండి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో భాగంగా నడికూడ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు వద్ద ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు చెప్పగా ఇరువురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ నరేష్‌కుమార్ తెలిపారు.

# గంజాయి విక్రయదారుడు అరెస్ట్

భూపాలపల్లి, మే23, ప్రభాతవార్త

భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేటికే 5 ఇంక్లయిన్ ఆర్చీ వద్ద నమ్మదగిన సమాచారం మేరకు సీఐ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ దాసరి సుధాకర్ మరియు సిబ్బంది వాహనాలను తనిఖీ చేపట్టారు. టిఎస్ 24సి2236 నెంబర్ గల గ్లామర్ బండిపై వస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా అతనిని పట్టుకొని విచారించగా అతడి నుండి 1కేజీ 100 గ్రాముల ఎండు గంజాయి లభించగా అతడు కమలాపురం మండలం శనిగరం గ్రామానికి చెందిన నిగ్గుల రాజు నుండి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో భాగంగా నడికూడ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు వద్ద ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు చెప్పగా ఇరువురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ నరేష్‌కుమార్ తెలిపారు.

పెద్దపల్లి వార్త
పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## దుర్గామాత అమ్మవారికి లక్ష మల్లె పువ్వులతో పుష్ప అర్చన



గోదావరిఖని, ప్రభాతవార్త.
సింగరేణి అధికారుల నివాసం బంగ్లాస్ ఏరియా నెలకొని ఉన్న శ్రీ దుర్గామాత అమ్మవారి ఆలయంలో వైశాఖ పౌర్ణమి, బుద్ధ జయంతి, కూర్మ జయంతి సందర్భంగా ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బంగ్లాస్ ఏరియాలోని అధికారుల కుటుంబ సభ్యులతో కలిసి దుర్గామాత అమ్మవారికి లక్ష మల్లె పూలతో పుష్ప అర్చన, కుంకుమ పూజ నిర్వహించారు. అదేవిధంగా లలితా పారాయణం 108 సార్లు చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్‌లోని ఏరియాల సేవా అధ్యక్షురాల్లు చింతల లక్ష్మి శ్రీనివాస్, మాలతి, వేణి లలిత, బాల, మాధవి, ఏరియాల జిఎంలు చింతల శ్రీనివాస్, సూర్యనారాయణ, సుధాకర్, కార్పోరేట్ జిఎం ఐనాల రవి కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, అధికారుల సతీమణులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్‌పై హత్యా నేరం కేసు నమోదు చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.
గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్మాణం చేపడుతున్న మెడికల్ కళాశాల కాంట్రాక్టర్ ఎలాంటి రక్షణ లేకుండా నిర్మాణం చేస్తున్న తరుణంలో బుధవారం ఒక వ్యక్తి గోతిలో పడి మృతి చెందడం బాధాకరమని, కాంట్రాక్టర్‌పై హత్యా నేరం కేసు నమోదు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) జిల్లా కార్యదర్శి కందుకూరి రాజారత్నం, రాష్ట్ర సమితి సభ్యులు మద్దెల దినేష్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు నిర్మాణ స్థలాన్ని గురువారం వారు పరిశీలించారు. మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన కనీసం నష్టపరిహారం కూడా చెల్లించకుండా మాకు సంబంధం లేదని నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతూ చేతులు దులుపుకున్నారని, కాంట్రాక్టర్, లేబర్ అధికారులపై హత్యా నేరం కేసు నమోదు చేయాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కళాశాల మొత్తం తన నిర్వహణలో ఉంటుందని చెప్పుకునే ప్రిన్సిపల్ ఎక్కడ ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్



నిర్లక్ష్యం కూడా ఈ ఘటనలో ఉందని, ప్రిన్సిపల్‌పై కఠిన చర్యలు తీసుకొని, బదిలీచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తొడుపునూరి రమేష్ కుమార్, నూకల మొండి, రాము, ప్రసాద్, రాంబాబు, రాజు, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు రేణికుంట్ల నరేంద్ర, శ్రీనివాస్ తదితరులున్నారు.

## చెరువు కట్టపై పెరిగిన పిచ్చి మొక్కలను జెసిబితో తొలగింపు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:
పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయి సమన్వయం, మిషన్ లైఫ్ అమలు కోసం నోడల్ మంత్రిత్వ శాఖ మరియు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అనుసంధానంతో మిషన్ లైఫ్ ఎన్విరాన్‌మెంట్ కార్యక్రమాలలో భాగంగా గురువారం సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని అల్లూరు చెరుకు కట్టపైన పెరిగిన పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో తొలగించారు. వచ్చే నెల నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా నీటి కాలుష్యం కాకుండా నివారించడానికి చెరువులలో ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం ఎన్.వెంకటేశ్వర్ రావు, అఫిషియేటింగ్ డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏరియా సర్వే అధికారి బుర్క్య దేశాయి, పర్యావరణ అధికారి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసం షీ టీం



పెద్దపల్లి, ప్రభాతవార్త.
మహిళల భద్రత కోసమే షీ టీం పని చేస్తుందని షీ టీం ఇన్‌ఛార్జి ఎస్ఐ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. పెద్దపల్లిలో ఐటిఐ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు భద్రత, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజూ బస్టాండ్, ప్రధాన చౌరస్తాలు, జన సమీకరణ ప్రాంతాలు, మాల్స్, కాలేజీల వద్ద షీటీంల నిరంతర నిఘా ఉంటుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే మహిళలు ఎట్టి పరిస్థితులలో భయపడొద్దని ధైర్యంగా 6303923700 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలపాలని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. అత్యాశలకు పోయి సైబర్ క్రైం, ఆన్‌లైన్ మోసాలు, లోన్‌యాప్స్‌కు గురవుతున్నారని, అమ్మాయిలు ఇన్‌స్టా ద్వారా ఫేస్ మార్ఫింగ్‌లకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థినీలు, తోటి స్నేహితులు ప్రేమ పేరుతో చాటింగ్‌లు చేసి ఫోటోలు సోషల్ మీడియా ద్వారా షేర్ చేయడం మానుకోవాలని సూచించారు. మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే బ్లాక్‌మెయిల్ బెదిరింపులుంటే డయల్ 100కు, సైబర్ మోసాలపై 1930కు సమాచారం అందించాలని విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎఎస్ఐ మల్లారెడ్డి, ఉమెన్ పిసి స్నేహలత, సురేష్, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో పూడిక తీయించిన కార్పొరేటర్



గోదావరిఖని, ప్రభాతవార్త
రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ భగత్‌సింగ్ నగర్, 5వ ఇంక్లయిన్ రోడ్డుపై అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో పూడిక పేరుకుపోగా, ప్రజల పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని స్థానిక కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ నగర కమిషన్ దృష్టికి తీసుకుపోయారు. ఈ మేరకు కమిషనర్ ఆదేశాలతో పారిశుద్ధ్య సిబ్బంది సహకారంతో జట్టింగ్ మిషన్ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీల్లోని పూడికను కార్పొరేటర్ తీయించారు. సహకరించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌కు, కమిషనర్‌కు ఈ సందర్భంగా కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త.
గోదావరిఖని బస్టాండ్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో గురువారం వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగాజరిగింది. ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా వేద పండితులు గోవర్ధనగిరి జగన్నాథచార్యులు, కలివెండి శేషు కుమార్ శర్మ, కంజర్ల వెంకన్న, రాజేశ్వర భవన్ సురేష్ శర్మల వేద మంత్రోచ్ఛరణల నడుమ ఈ కల్యాణ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ గంగానగర్ పట్టణ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ఏకైక వెంకటేశ్వర స్వామి ఆలయంలో లోక కల్యాణార్థం శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చ వేణు, గోటిగారి శ్రీనివాస్, దేవి లచ్చయ్య, భీమవరం కోటేశ్వర రావు, మిట్ట శంకర్, నారగోని వెంకన్న, ఓజ్జా కొమురయ్య, నముండ్ల శ్రీనివాస్, యాసర్ల చిరంజీవి, సట్టు శ్రీనివాస్, తాత సదానందం, సంధింటి నరేందర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, బుర్ర జగన్నాథం తదితరులున్నారు.



## దారబోయిన లింగయ్య యాదవ్ స్మారకర్థం వాలీబాల్ టోర్నమెంట్

జూలపల్లి, ప్రభాతవార్త : జూలపల్లి మండల కేంద్రానికి చెందిన ధారబోయిన లింగయ్య యాదవ్ స్మారకర్థం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ 26.05.2024 నుండి 27.05.2024 తేదీలలో నిర్వహిస్తారని పెద్దపల్లి జిల్లా వాలీబాల్ ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి తమ్మనవేని రాజయ్య తెలిపారు. ఈ టోర్నమెంటు నిర్వాహకులుగా జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింగ్‌యాదవ్, దారబోయిన మధుకర్‌యాదవ్(ఎస్ఆర్ఐ) తమ తండ్రి దారబోయిన లింగయ్యయాదవ్ స్మారకర్థం నిర్వహిస్తున్నారని తెలిపారు. పోటీలో గెలిచిన జట్టుకు నగదుతో పాటు బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడాకారులు బొమ్మన వేణి సతీష్,సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం



జూలపల్లి,ప్రభాతవార్త : జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో గురువారం రోజున నిర్వహించిన శ్రీ వేంకటేశ్వర స్వామి రథోత్సవంలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వరస్వామి దీవెనలతో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో,సుఖసంతోషాలతో పాడిపంటలతో సువిశాలంగా ఉండాలని కోరారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ తమ్మడవేన మల్లేశం యాదవ్,మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు,కుంట రాజేశ్వర్‌రెడ్డి,కామ రాజు,నోముల గోపాల్‌రెడ్డి,సాదుల రాజయ్య,అర్చకులు బండవరం రామానుజయచార్యులు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాగంపేట విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

**- సూపరిండెంట్ ఇంజనీర్‌కు వినతి పత్రం సమర్పించిన ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిదిలోని రాగంపేట గ్రామంలో ఓవర్‌లోడ్ ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ల స్థానంలో అదిక సామర్థ్యం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లను బిగించాలని జిల్లా విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ గంగాధర్ జిల్లాకు విద్యుత్ కార్యాలయంలో రాగంపేట ఎంపిటిసి సభ్యులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లపై అదనపు లోడ్‌తో గృహోపకరణాలు చెడిపోవడంతో పాటు తరుచుగా ట్రాన్స్‌ఫార్మర్లు కూడా మొరాయిస్తున్నాయని అన్నారు. వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అధిక మోటర్లు ఉన్నప్పటికి విద్యుత్ అధికారులు అధిక సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చడంలో అశ్రద్ధ కనబరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చొప్పదండి మండలం లో నాగులు టూ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి విఫల ప్రయోగం చేసిన విద్యుత్ అధికారులు వాటిని మార్చడంలో ఏ మాత్రం శ్రద్ధ కనబర్చడం లేదని ఎన్నిసార్లు మండల పరిషత్ జనరల్ బాడీలో సదరు సమస్యను ప్రస్తావించినప్పటికి విద్యుత్ సహాయక ఇంజనీర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లకపోవడం శోచనీయమని టూ ఫేజి ట్రాన్స్‌ఫార్మర్‌లతో



రైతులు కష్టాలు పడుతున్నారని జిల్లా విద్యుత్ పర్యవేక్షక ఇంజనీర్ రైతులు ఇబ్బందులు గమనించి వాటిని త్రిఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌లుగా మార్చాలని కోరారు. ఎంపిటిసి సభ్యుని ఫిర్యాదుపై నివేదిక సమర్పించవల్సిందిగా విద్యుత్ పర్యవేక్షక ఇంజనీర్ అర్నకొండ సబ్‌స్టేషన్ సహాయక ఇంజనీర్‌ను ఆదేశించారు.

## మట్టి తరలింపును నిలిపివేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి



రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలోని ఊరచెరువులో నుండి అక్రమంగా తరలిస్తున్న మొరం తరలింపును నిలిపివేయాలని కోరుతూ దేశరాజుపల్లి గ్రామ ప్రజా ప్రతినిదులు రైతులు పెద్ద సంఖ్యలో గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కలిసి వినతి పత్రం అందజేశారు. చెరువులో నుండి అక్రమంగా తరలించే మొరం మూలంగా చుట్టుపక్కల ఉన్న గ్రామాల ఉపాధి హామీ కూలీలకు రైతులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా చెరువలో నుండి ఎక్కువ మోతాదులో మొరం తీయడం వల్ల గ్రామంలోని వ్యవసాయ బావులు భూగర్భ జలాలు అడుగంటి సాగునీటికి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంటనే ఇరిగేషన్ ఈఈ జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓలకు ఫోన్ చేసి రైతులకు నష్టం కలిగించే మొరం తరలింపును ఆపివేయాలని నిబంధనలకు వ్యతిరేకంగా మొరం తరలిస్తున్న సదరు కాంట్రాక్టర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామంలో గల శ్రీ గోదా రంగనాథ స్వామి ఆలయం నవమ వార్షికోత్సవం సందర్భంగా విశ్వక్‌సేనా ఆరాధన వాసుదేవా పుణ్యహవాచనం ధ్వజారోహణం గోదా రంనాథ స్వామి కల్యాణ మహోత్సవం మూల మంత్ర హవనం అంగరంగా వైభవంగా తిరుక్కోవెల సాయినాథ ఆచార్యులు ఆద్వర్యంలో నిర్వహించినట్లు ఆలయ కమిటి చైర్మన్ ఒంటెల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటెల రవిందర్ రెడ్డిఎడమ శ్రీరంగారెడ్డి,ఒంటెల నరేందర్ రెడ్డి,ఒంటెల మల్లారెడ్డి,ఒంటెల నారాయణ రెడ్డి,కమిటి సభ్యులు గ్రామస్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో వీక్షించారుఅనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## ఇసుక లారీలను తనిఖీ చేసిన రెవెన్యూ అధికారులు

**- మానేరు ఇసుకను తరలిస్తున్న పలు లారీలు సీజ్**

మంథని - ప్రభాతవార్త



మానేరు నదినుండి అక్రమంగా ఇసుకను తరలించవద్దని ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మంథని మండలం సూరయ్యపల్లి గ్రామ శివారులో రెవెన్యూ అధికారులు ఇసుక లారీలను తనిఖీ చేశారు. మంథని మండలంలోని మానేరు నది నుండి ఎట్టి పరిస్థితుల్లో ఇసుకను తరలించవద్దని ఇసుకను తరలించే లారీలను సీజ్ చేయటం జరుగుతుందని ఆర్‌ఐ రాజిరెడ్డి తెలిపారు. అదేవిధంగా గురువారం రెవెన్యూ అధికారులు తనిఖీ చేసి ఇసుక లారీల్లో మానేరు ఇసుకను తరలిస్తున్న పలు లారీలను సీజ్ చేసి పోలీసుస్టేషన్‌కు తరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కేవలం గోదావరినది నుండి మాత్రమేఇసుకను తరలించాలని మానేరు నదినుండి ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆర్‌ఐ తెలిపారు.

## వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

**నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త** రాష్ట్ర మంత్రివర్యులు, జిల్లా నాయకులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదనిం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆదేశాల మేరకు మండల నాయకులు కార్యకర్తలు స్థానిక ఆదరణ అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కోమటిరెడ్డికి అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎస్‌కె సమ్మద్, జిల్లా చిన్న, సూరబోయిన ప్రసాద్,రహీం, అలీ, కరీం ఖాన్, దైద నాగరాజు, అజీస్, జాని, రఫీ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆద్వర్యంలో స్థానిక చొప్పదండి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల అద్యక్షులు కడారి గంగరాజు, ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అరవింద్, కౌన్సిలర్ కొత్తూరి మహేష్, గొలిపెల్లి మోహన్, గాధం రాజమల్లయ్య, సముద్రాల అంజయ్య, కల్లెపెల్లి కనుకయ్య, కడారి రాజలింగం, కడారి శంకర్, పెద్దెల్లి శేఖర్, కునమల్ల చంద్రయ్య, వద్లూరి బాబు, కునమల్ల దేవరాజు, దీకొండ హరీష్, కల్లెపల్లి శర్మయ్య, లింగంపల్లి నాగరాజు, మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారికి అభిషేకం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి,శ్రీ బాష్యం నవీన్ కుమార్‌లు అభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం పల్లకి సేవ, పూజల సేవ ఘనంగా నిర్వహించారు. అశేష భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు అయినారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆలయ ప్రారంభం నుంచి నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్నారి విద్యార్థులకు అక్షరాబ్యాసాలు అన్నప్రాసన అన్ని రకాల పూజ కార్యక్రమాలను ఆలయంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు ఆలయాన్ని సందర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## విద్యార్థుల యూనిఫాం నాణ్యతతో ఉండాలి

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న యూనిఫాం నాణ్యతతో ఉండాలని మెప్మా జిల్లా స ం చా ల కు ల ు స్వరూపరాణి మున్సిపల్ కమీషనర్ నాగరాజు అన్నారు. ఈ మేరకు విద్యార్థుల యూనిఫాంను కుట్టే కేంద్రాన్ని వారు సందర్శించి కుట్టు పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సూచించిన డిజైన్‌ప్రకారం ఆకర్షణీయంగా కుట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా డిఎంసి శ్రీవాణి, ఎడిఎంసి మానస, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు గల్ఫ్ బాట పట్టింది కాంగ్రెస్ వల్లే...

### సాగు, త్రాగునీటి వసతి లేక వలసలు పెరిగాయి

### కెసిఆర్ ప్రభుత్వంలో తిరిగి వచ్చి వ్యవసాయమే జీవనోపాధిగా చేసుకున్నారు

### కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ కాలయాపన చేస్తుంది

### రైతన్న పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయండి



**వేములవాడ, ప్రభాతవార్త.**

60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సాగు, త్రాగునీరు లేక ఈ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం గల్ఫ్ బాట పట్టిన మాట వాస్తవం కాదా అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నారు. నేడు గల్ఫ్ కార్మికుల మీద దొంగ ప్రేమ చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని వారు అన్నారు. గురువారం మీడియా సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పి వైస్ చైర్మన్ తీగల రవీందర్ గౌడ్ మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతు పంటను సకాలంలో కొనుగోలు చేయలేని అసమర్ధ ప్రభుత్వం... తానా అంటే తందానా అన్నట్లుగా వాహనాలు సమకూర్చాల్సిన మంత్రి అమెరికాకు, క్షేత్ర స్థాయిలో రైతుల బాధలు పరిశీలించి పరిష్కరించాల్సిన ఎమ్మెల్యే దుబాయికి వెళ్లిన మాటపై ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రదాత కెసిఆర్ సాగు, త్రాగునీరు అందుబాటులోకి తీసుకొచ్చి, రైతు కుటుంబాలు గల్ఫ్ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఇంటి వద్దనే వ్యవసాయం చేసుకునేలా 24గంటల కరెంట్ సైతం అందించారని అన్నారు. ఈ ప్రాంతంలో సాగు, తాగునీటి వసతి లేక గల్ఫ్‌కు వలసలు పోవడం అంటూ జరిగింది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో అని, ఈ ప్రాంతంలో జరిగిన విధ్వంసం అభివృద్ధి నిర్లక్ష్యం వల్లే అని విమర్శించారు. నియోజక వర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాడుతున్న తమ నాయకుడు చల్మెడ లక్ష్మినర్సింహ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని అన్నారు. అనంతరం సీనియర్ నాయకులు పోలాస నరేందర్ రెడ్డి, గడ్డం హనుమాన్లు, గంగ మహేష్‌లు మాట్లాడారు. తమ నాయకుడు లక్ష్మినర్సింహ రావు ఓడినా కూడా ప్రజల మధ్యలో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం మాట్లాడితే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో అర్ధం లేని ఆరోపణలు చేస్తున్నారని, దీన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని అన్నారు. రైతన్న పండించిన ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కటకం మల్లేశం, కౌన్సెలర్ జోగిని శంకర్, నాయకులు వాసాల శ్రీనివాస్, చీటి సంధ్యారాణి, సయ్యద్ బాబా, అంజాద్ పాషా, రాకేష్, మైలారం రాము, హరీష్ గౌడ్, ఫర్వేజ్, ఆసద్ తదితరులున్నారు.




# రాజన్న ఆలయ ఇన్‌ఛార్జి ఈవోగా రామకృష్ణ

**వేములవాడ, ప్రభాతవార్త.**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇన్‌ఛార్జి ఈవోగా రామకృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. దేవాదాయ శాఖ ఆర్‌జెసిగా పని చేస్తున్న ఆయనను వేములవాడకు బదిలీ చేశారు. గురువారం వేములవాడకు చేరుకున్న ఆయన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఈవోగా విధులు నిర్వర్తించిన కృష్ణ ప్రసాద్ 15 రోజులు సెలవుపై వెళ్లడంతో ఆయనను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసి, రామకృష్ణకు బాధ్యతలు అప్పగించారు.

# మంత్రిని కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డికి శాలువా కప్పి, పూలబొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# యువత క్రీడల్లో మరింత రాణించాలి

### అదనపు ఎస్పీ చంద్రయ్య



**చందుర్తి, ప్రభాతవార్త.**

గ్రామీణ యువత క్రీడల్లో మరింత రాణించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలను గురువారం ఆయన సందర్శించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ పోటీలు జరుగుతుండగా, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ గ్రామీణ యువత వేసవిలో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలని అన్నారు. జిల్లా ఎస్పీ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో క్రీడా పోటీలను ఏర్పాటు చేశారని అన్నారు. మండల స్థాయిలో క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులనుజిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీకాంత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి



బిజెపి మండల అధ్యక్షులు కొప్పుల మహేష్

**జూలపల్లి, ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన కొప్పుల మహేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగిల్ విండో చైర్మన్ నిర్లక్ష్యమే చినక్న సన్నకారు రైతులు నష్టపోతున్నారన్నారు. మార్కెట్ యార్డులో నిలువ ఉన్న చిన్న సన్నకారు పేద రైతుల ధాన్యాన్ని విడిచిపెట్టి కేవలం చైర్మన్ అనుకూల వర్గాలకు భూస్వాములకు మాత్రమే వారి ఇంటి వద్దకు బార్ధన సంచులు హమాలీలను లారీలను పంపించి ధాన్యాన్ని కొనుగోలు చేసి కమీషన్‌ల కోసం రైస్ మిల్‌కు తరలిస్తున్నారన్నారు. సీవో సురేష్ ఇచ్చిన సమాచారం మేరకు మూడు రోజుల క్రితం కాంట అయిన రైతు రేయింబవళ్లు కష్టపడి పండించిన సుమారు 3 వేల బస్తాల వరిధాన్యం రాత్రి కురిసిన వర్షానికి నేల పాలు కావడంతో రైతులు దు:ఖంలో మునిగిపోయారన్నారు. ఈ అకాల నష్టానికి నిర్లక్ష్యం చేసిన చైర్మన్ కొంజెర్ల వెంకటయ్య పూర్తిగా బాధ్యత వహించాలన్నారు. జరిగిన నష్టం గురించి తహసీల్దార్ బషీరుద్దీన్ కు చరవాని లో వరించగా తక్షణమే స్పందించి కొనుగోలు కేంద్రానికి వచ్చి రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు కొండ సత్యనారాయణ, సిలివేరి మహేష్,లోక మునిరెడ్డి, నాడెం మల్లయ్య,కళ్లెం తిరుపతిరెడ్డి, మల్లేత్తుల రాజు,కొమ్మ లింగయ్య, ఆవుల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత షాపుల యాజమానులకు ఆర్ధిక సహాయం

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

గత శివరాత్రి పెద్దపల్లి పట్టణంలో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల మూడు షాపులు దగ్ధమైన విషయం విధితమే. వారికి ఆర్ధిక సహాయం అందించేందుకు ఛాంబర్ ఆఫ కామర్స్ దాతల సహకారంతో కోరింది. దీంతో దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించగా, జమా అయిన డబ్బును ఆర్ధిక సహాయంగా ముగ్గురు షాపుల యాజమానులకు స్థానిక శారద కాంప్లెక్స్‌లోని వారి షాపుల వద్ద చాంబర్ ఆఫ్ కామర్స ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్ అందించారు. ఆర్ధిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ కామర్స్ అధ్యక్షులు కమల్ కిషోర్ శారద, ఉపాధ్యక్షులు మాడూరి వినోద్‌కుమార్, కోశాధికారి కొమురవెల్లి జయప్రకాష్, మిట్టపల్లి మధునయ్య,హైటెక్ శ్రీనివాస్, కట్ట సదానందం, వ్యాపారస్తులున్నారు.



# ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

### వాగులోకి వెళ్లకుండా కందకం తీసిన రైతులు

### అధికారులు నచ్చజెప్పిన శాంతించని వైనం

**కోనరావుపేట,ప్రభాతవార్త:**

కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఇసుక ట్రాక్టర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం నుంచి అనుమతులు పొందిన ట్రాక్టర్ యజమానులు మామిడిపల్లి గ్రామ శివారులో గల మూలవాగు వద్దకు చేరుకున్నారు. ట్రాక్టర్లలో ఇసుకను తరలించేందుకు వచ్చిన . విషయం తెలుసుకున్న రైతులు తమ పంట పొలాలు కొట్టుకపోతున్నాయని, బోరు బావులు ఎండిపోతున్నాయని, ఇసుకను ఇక్కడి తీసుకపోనియమని అడ్డుకున్నారు. అధికారులు సూచించిన ప్రాంతం నుంచి ఇసుకను తరలించకుండా ఇష్టారాజ్యంగా ఇసుకను తోడేయడంతో, వర్షా కాలంలో ఇసుక మెట్టలు పొలాల్లో పెట్టి నష్టం చేస్తున్నాయని రైతులు వాపోయారు.అందుకే ఇసుకను తీయనియమని,ఇప్పటికే పంట దిగుబడులు లేక నష్టపోతున్నామని, ఇసుకను తరలించడంతో మరింతా నష్టపోయే ప్రమాదం ఉందనీ రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. అడ్డుకున్న విషయం తెలుసుకున్న డిప్యూటీ తహసీల్దార్ జయంత్,ఆర్ఐ రాజశేఖర్ ఘటన స్థలానికి చేరుకోని, రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికి రైతులు శాంతించ లేదు. దీంతో మూలవాగులోకి ట్రాక్టర్‌లు వెళ్లకుండా కందకం తవ్వారు. ఇప్పటికే ఇక్కడి నుంచి లెక్కకు మించి ఇసుక తరలిపోయిందనీ, మరోచోట అధికారులు అనుమతులు ఇవ్వాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. దీంతో చేసేది ఏమి లేక రెవెన్యూ అధికారులు అక్కడి నుండి వెళ్లిపోవడంతో,ట్రాక్టర్ యాజమానులు సైతం అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇంతకు ముందు కూడా రైతులు ఇసుకను తీయకుండా అడ్డుకున్నారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం

## సిఐ శ్రీనివాస్

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
క్రీడలతో యువతకు మానసిక ఉల్లాసం పెంపొంతుందని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మందాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. బోయినిపల్లి మండల కేంద్రంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని యువతకు మండల స్థాయి వాలీబాల్, కబడ్డి టోర్నమెంట్ పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ క్రీడలకు ముఖ్య అతిథిగా వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మందాటి శ్రీనివాస్, మండల ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... విద్యార్థులు, యువతను క్రీడల వైపు ప్రోత్సాహించేందుకు, చెడు మార్గాల వైపు దారిమల్లకుండా ఉంచేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం మండల ఎస్ఐ పృథ్వీరాజ్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులకు, యువతకు క్రీడలతో దేహదారుడ్యానికి దోహపడుతాయని, చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

# మంథని రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**మంథని - ప్రభాతవార్త**
మంథని పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ వద్ద ఉన్న మంత్రపురి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో గురువారం వేదపండితుడు దూలం రమేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు,అభిషేకాలు నిర్వహించారు. ఇక్కడ ఉన్న శివలింగం శిథిలావస్థలో ఉండగా విశ్వహిందూ పరిషత్తు ఆధ్వర్యంలో పలువురు ఈ దేవాలయానికి దాతల సహకారంతో పూర్వవైభవం తీసుకవచ్చారు. పూజల అనంతరం కొంతం సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్తు అద్యక్షుడు కొత్త శ్రీనివాస్,సభ్యులు మేడగోని రాజమౌళిగౌడ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు ని కలిసిన పలువురు బిఆర్ఎస్ నాయకులు



**మల్యాల, ప్రభాత వార్త:**
కొండగట్టు అంజన్న క్షేత్రంలో గురువారం మొక్కు చెల్లించుకునేందుకు వచ్చిన మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ని పలువురు భారత రాష్ట్ర సమితి నాయకులు కలిశారు. ఆయన కొండగట్టు ఆలయంకు ఉదయం ఆరు గంటలకి రావడంతోనే చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవి శంకర్, జడ్పిటిసి రామ్ మోహన్ రావు, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ముత్యంపేట సర్పంచ్ తిరుపతి రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా హరీష్ రావు ఆయనను కలిసిన పలువురితో కాసేపు ముచ్చటించారు.

# నేడు మల్యాల ఎంపిపి ఎన్నిక సమావేశం

**మల్యాల, ప్రభాత వార్త:**
అవిశ్వాసం మూలంగా ఖాళీగా ఏర్పడిన మల్యాల ఎంపిపి స్థానంలో ఎంపిపి ఎంపిక చేయుటకు జగిత్యాల ఆర్డివో ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం 24న ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఎన్నిక సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల పరిషత్ అధికారులు తెలిపారు.

# ఆది శ్రీనివాస్ గెలుపు మొక్కు తీర్చుకున్న సామ మోహన్‌రెడ్డి



**కథలాపూర్, ప్రభాతవార్త:**
మండలంలోని దుంపేట గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా రుద్రంగి గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోమన్‌రెడ్డి తమ మొక్కును స్వామి వారి వద్ద తీర్చుకున్నాడు. అసెంబ్లీ ఎన్నికలలో వేములవాడ నియోజకవర్గ శాసన సభ్యులు, ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ గెలుపొందాలని మొక్కుకోవడంతో గురువారం జాతర సందర్భంగా స్వామి వారి వద్ద రుద్రంగి గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోమన్‌రెడ్డి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కయితీనాగరాజ్, వేములవాడ నియోజకవర్గం ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల సంతోష్, ఎన్ఆర్ఐ తీగల మధు, తీగల నరేష్, తీగల రాజారెడ్డి, తీగల తిరుపతి, తోట శరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఇద్దరి వ్యక్తుల పై కేసు నమోదు

**మల్యాల, ప్రభాత వార్త:**
కొండగట్టు దేవస్థానం కు గురువారం దర్శనం నిమిత్తం వచ్చిన మేడిపల్లి కి చెందిన దోమల రజిత, ఆమె బావ అంతడుపుల కరుణాకర్ లు దర్శనం అనంతరం తిరిగి వెళ్ళే క్రమంలో రోడ్డు పక్కన కారు పార్కు చేసి ప్రసాదం తింటుండగా ధరూర్ కు చెందిన వెంకటేష్, సారంగాపూర్ కు చెందిన చంద్రశేఖర్ లు వెళ్ళి వారిని బెదిరించి బలవంతంగా 8వేల రూపాయలు వసూలు చేసినట్లు, రజిత తల్లి చిట్యాల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు మల్యాల రెండవ ఎస్ఐ కుమారస్వామి తెలిపారు.

# విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో స్వామి వారి వివాహం



**కథలాపర్, ప్రభాతవార్త:**
మండలంలోని తాండ్రియాల గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున బ్రహ్మంగారు గోవిందమ్మల వివాహం కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం నుండి దూపదీప నైవేద్యాలతో బ్రహ్మంగారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా ఉత్సవ విగ్రహాలను మంగళస్నానాలు చేయించి అనంతరం హోమం నిర్వహించారు. అనంతరం ఘనంగా వివాహ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడిల గంగప్రసాద్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చిర్లవంచ మధు, ఉత్సవ విగ్రహ దాత కోటగిరి వెంకటేశ్వర్లు, యాసోజి రాజేశం, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి పట్టా ఇప్పించాలని తహశీల్దార్ కు వినతి

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం రూప్ నారాయణ పేట గ్రామానికి చెందిన ఎర్ర మొగిళి సారమ్మ దంపతులకు నలుగురు కొడుకులు వారిలో ఎర్ర సురేష్ అమల వీరు గత 13 సంవత్సరాల క్రితం చనిపోగా వీరికి ఇద్దరు ఆడపిల్లల సంతానం వారు నాలుగు సంవత్సరాల వయసులో తల్లిదండ్రులను కోల్పోయి చిన్న వయసులోనే దిక్కుతోచని స్థితిలో తాత నానమ్మ సంరక్షణలో పెరుగుతు పెద్దయిన్నారు. ఇద్దరమ్మాయిలు ఒకరు పదవ తరగతి, ఇంకొకరు ఇంటర్మీడియట్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుతూ తాత, నానమ్మ సంరక్షణలో అనేక ఇబ్బందులు, కష్టాలను ఎదుర్కొంటూ ఆ పిల్లలకు కనీస నివాసం ఇల్లు లేకుండా కష్టాలను ఎదుర్కొంటూ చదువుకుంటున్నారు. ఇదే క్రమంలో వాళ్ళ తల్లిదండ్రులకు సంబంధించిన భూమి అందాద 20 గుంటల ప్రభుత్వ భూమి నానమ్మ, తాత చేతిలో సాగుచేస్తూ వచ్చిన పంట ప్రతి ఫలంతో మమ్ములను సాదుతున్నారు. ఇదే క్రమంలో మా గ్రామానికి చెందిన గౌడ కులస్థులు ఇట్టి ప్రభుత్వ భూమిపై వస్తూ ఇది మాకే చెందుతుందని, మీరు కాస్తు చేయవద్దని, దాడులు, దౌర్జన్యాలు చేస్తూ పంట వేస్తే ధ్వంసం చేస్తూ కొట్టుటకు వస్తున్నారు. ఈ విషయంపై గతంలో తహశీల్దార్ ను వేడుకోగా పట్టించుకోకా పోగా గౌడ కులస్థుల పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ కి ఈ విషయాన్ని కూలంకషంగా చెప్పామని, గౌడ కులస్థులు మీ జోలికి రారని ఎస్ఐ పూర్తి హామీ ఇచ్చారు. మేము అనేక ఇబ్బంది ఎదురు కూర్చున్నామని గురువారం తహశీల్దార్ బి. యాకన్న కు ఈ భూమిని మాకు పట్టా ఇప్పించాలని దరఖాస్తు అందజేశామని ఎర్ర సాయి ప్రియ, ఎర్ర అక్షయ లు అందజేశారు.



# నకిలీ విత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు



**పాలకుర్తి, ప్రభాత వార్త:**
నకిలీ విత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారులు, బసంత్ నగర్ పోలీసులు పేర్కొన్నారు. ఇటీవల నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోతున్న విషయం తరుచూ వెలుగులోకి వస్తుండడంతో వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా నకిలీ విత్తనాల అమ్మకాలపై నిఘా పెట్టారు. ఇందులో భాగంగానే గురువారం మండల వ్యవసాయ అధికారి ప్రకాష్, బసంత్ నగర్ ఎస్ఐ ఆర్. స్వామి మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు అమ్మవద్దని దుకాణ యజమానుదారులకు సూచించారు. అంతేకాకుండా రైతులు కూడా లైసెన్స్ కలిగిన ఫర్టిలైజర్ షాపుల ద్వారా విత్తనాలను కొనుగోలు చేయాలని వారు సూచించారు.

# సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మల్యాల, ప్రభాత వార్త:**
సైబర్ నేరాలతో పాటు గ్రామ ప్రాంతాలలో దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్యాల 2వ ఎస్ఐ కుమారస్వామి కోరారు. గురువారం మండలంలోని రామన్నపేట అడ్డ రోడ్డు వద్ద సైబర్ నేరాలు, దొంగతనాల నిర్మూలన, ట్రాఫిక్ నిబంధనలు, షీ టీం, ఆపదలో 100 సైబర్ నేరాలకు 1930 డయల్ సేవలపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాలలో దొంగతనాలు జరగకుండా ఇంటి యజమానులు తాళాలు వేసి వెళ్ళిన క్రమంలో పోలీసులకు సమాచారం అందించాలని, అంతేకాకుండా అపరిచిత వ్యక్తుల పట్ల వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సెల్‌ఫోన్ మోజులో సైబర్ మోసానికి గురి కావద్దని, ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పోలీసులకు సహకరించాలని, అంతేకాకుండా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు ప్రమాద సంఘటనలు జరిగినప్పుడు క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు పోలీసులకు సమాచారం ఇచ్చి వారిని ఆపద నుండి రక్షించేందుకు పాటు పడాలన్నారు.



# నేడు కేటీఆర్ పర్యటన

నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త

నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి ఎన్నికల సన్నాహక సమావేశానికి నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్‌లో జరుగనున్న కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ హాజరుకానున్న నేపధ్యంలో మండలంలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు , కార్యకర్తలు మరియు మేధావులైన పట్టభద్రులు , విద్యావంతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.కార్యక్రమానికి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, జడ్పీ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డి మరియు నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## కోమటిరెడ్డికోసం అరుణాచలంలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త



తమ ప్రియతమ నాయకుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి నిత్యం తమ ప్రజలకు సేవచేయాలనే సంకల్పంతో అమ్మనబోలు గ్రామానికి చెందిన పురోహితులు శివప్రసాద్ తమ కుటుంబ సభ్యులతో కలిసి తమిళనాడులోని అరుణాచల క్షేత్రంలో గిరి ప్రదక్షిణ చేసి ఆయన కొరకు ప్రత్యేక పూజార్చనలు చేసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, కేంద్రంలో రాహుల్ గాంధీ అధికారంలోకి రావాలని అందరికీ ఆ భగవంతుని ఆశీస్సులు కలగాలని కోరుకున్నారు.

## రైతులకు నష్టం వాటిల్లుతున్నా విద్యుత్ శాఖ అధికారుల్లో మారని తీరు

విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని రైతుల ఆవేదన

నూతనకల్,23మే,(ప్రభాతవార్త):

విద్యుత్‌ఘాతంతో రైతులకు నష్టం వాటిల్లుతున్నా ,విద్యుత్ స్తంభాలు విరిగిపోతున్నా ఏ ఒక్క అధికారి అటువైపుగా వచ్చి చూసి పరిశీలించిన దాఖలాలు లేవని ,దానికి నిదర్శనమే గత పది రోజుల క్రితం వచ్చిన వర్షానికి ,ఈదురు గాలులకు మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలో తాడి చెట్టు కూలిపోయి విద్యుత్ తీగలపై పడి ఉన్నప్పటికీ విద్యుత్‌శాఖ అధికారులు నేటికీ వాటిపై దృష్టి సారించకపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని మండలంలోని పలు చోట్ల విద్యుత్ ఘాతంతో గేదెలు మృతి చెందుతున్నా,స్తంభాలు నేలకు ఒరిగి ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. తాడి చెట్టు కూలిపోయి విద్యుత్ వైర్లపై పడటంతో విద్యుత్‌ను నిలిపివేశారేతప్ప ఇంతవరకు ఏ ఒక్క విద్యుత్ శాఖ అధికారి అక్కడికి వచ్చి పరిశీలించి పనులు చేపట్టింది లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తుండటంతో పొలాలు నాటు పెట్టుకోవడానికి కావలసిన నారు పోయడానికి ,దున్నడానికి నీరు లేక రైతులు ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి విద్యుత్ తీగలను,స్తంభాలను సరి చేసి విద్యుత్ సరఫరా చేయాలని సమీప రైతులు అధికారులను కోరుతున్నారు.

### విద్యుత్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేస్తాం ..ఏఈ ప్రణయ్ కుమార్

విద్యుత్ ఏఈ ప్రణయక్ కుమార్‌ను వివరణ కోరగా, స్తంభాలు కూలిన ప్రదేశాన్ని పరిశీలించి త్వరితగతిన పనులను చేపట్టి రైతులకు విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేసే ఏర్పాట్లు చేస్తామని వారు తెలిపారు.



# కోమటిరెడ్డితోనే జిల్లా అభివృద్ధి

ఘనంగా జననేత జన్మదిన వేడుకలు

ఆనందోత్సాహాలతో జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త

తన రాజకీయ ప్రస్థానం ప్రారంభం నుండి ప్రజలకు అంకితమై అధికారంతో పని లేకుండా ఎల్లవేళలా ప్రజాహితంగా వారికి అందుబాటులో ఉండి పార్టీ నాయకులను కార్యకర్తలనున తమ కుటుంబంగా ఆదరించే జననేత టిపిసిసి స్టార్ క్యాంపెయినర్ గా , రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులుగా నిత్యం ప్రజలు, కార్యకర్తల అభివృద్ధికి పాటుపడిన జననేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 60 వ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణలో వేదికను ఏర్పాటు చేసి కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు.నాయకులు కార్యకర్తలు కోమటిరెడ్డికి ఎంతో సంతోషంతో శుభాకాంక్షలు తెలిపి



ఆనందోత్సాహాలతో నృత్యాలు చేశారు.తమ నాయకుడు మరిన్ని ఉన్నత పదవులను చేపట్టి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కోరుకున్నారు.కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, వడ్డె భూపాల్ రెడ్డి, సట్టు సత్తయ్య, జెరిపోతుల భరత్, యానాల రాంరెడ్డి, ఐతరాజు యాదయ్య, పుల్లెంల అచ్చాలు, దార యాదయ్య, వేముల నర్సింహ్మా, బ్రాహ్మణపురం సత్యనారాయణ, జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి, గోసుల భద్రాచలం, వడ్డెగోని నర్సింహ్మా,ఎన్ఎస్‌యుఐ శ్రీపతి గణేష్, మాదాసు విజయ్, జిల్లా చిన్న, సమ్మద్, సామ కొండల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలకు గుర్తింపుగా మహనీయుల పురస్కారం

రక్తదానం ప్రాణదానం..ప్రతి ఒక్కరూ అలవాటుగా చేయాలి

నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త




రక్తదానం ప్రాణదానం, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ 6 నెలలకొకసారి రక్తదానం చేయాలని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తూ గత 6 సంవత్సరాలుగా రక్తదానం చేస్తూనే ఇతర సామాజిక సేవలను చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన వంజాల శశి కుమార్ సేవలను గుర్తిస్తూ గురువారం జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో మాతృదేవోభవ పితృదేవోభవ ఫౌండేషన్ పంచమ వార్షికోత్సవం సందర్భముగా మహనీయుల పురస్కారాలు (బెస్ట్ సర్వీస్) అవార్డు -2024ను అసిస్టెంట్ కమిషనర్ రెవెన్యూ డిపార్ట్‌మెంటు సందీప్ బాగా , బ్లడ్ వరల్డ్ రికార్డ్ డా॥సంపత్ కుమార్, టాలీవుడ్ నటుడు సంపూర్ణేష్ బాబు, కురుమేటి నవీన్ గార్ల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా శశికుమార్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తనకు ఈ అవార్డును అందజేయడం తన బాధ్యతలను మరింతగా పెంచిందని, తనకు అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ మిత్రులకు, రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపారు.

# రాకేష్ రెడ్డికి పార్టీలకతీతంగా ఓటు వేసి గెలిపించాలి

కోదాడ ప్రభాతవార్త:

సమాజానికి పట్టిన చీడపురుగు నయా నయీమా....! ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డి నా.... ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రులు అవగతం చేసుకొని తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ డాక్టర్ రాకేష్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం కోదాడ బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాజీ ఎమ్మెల్యే మల్ల య్యయాదవ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు... బెదిరించి డబ్బులు వసూలు చేయడం. ఆడవాళ్ళ ఫోటోలు మార్ఫ్చడం. అవమానించటం.. రాజకీయ నాయకులను వరుష పదజాలంతో వ్యాఖ్యానించటం తదితర అభియోగాలపై 56 క్రిమినల్ కేసులను నమోదు చేసుకున్న నయా నయీమ్కు తగిన బుద్ధి చెప్పి ఉన్నత విద్యావంతుడు, మేధావి తెలంగాణ ప్రజల ఆకాంక్షల పట్ల శాస్త్రీయ అవగాహన ఉన్న ఏనుగుల రాకేష్ రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు... రాష్ట్రంలోని ప్రముఖ కాంగ్రెస్ నాయకులను తిట్టిన తిట్టు తిట్టకుండా దుర్భాషలాడిన తీన్మార్ మల్లన్నకు టికెట్ ఎలా ఖరారు చేశారో వారికే తెలియాలని అవహేళన చేశారు.. రేవంత్ రెడ్డి



నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలు కాకముందే అన్ని వర్గాల ప్రజలు ఎన్నిక కష్టాలు పడుతున్నారోకళ్లారా చూస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలను ఒకటి కూడా నెరవేర్చకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.. ప్రతిపక్షంలో ఉన్న అభ్యర్థి గెలిస్తేనే అధికార పక్షాన్ని నిలదీసి సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని అందుకే విద్యార్థి, నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాల సమస్యలను శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డి అని ఆయనకు తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్ట భద్రులను కోరారు.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 1,31,000 పోస్టులు భర్తీ చేసినప్పటికీ ఈ నయా నయీమ్ నిరుద్యోగులకు న్యాయం చేయలేదని వీడియోలు చేసిన ఈయన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడంతో పాటు ఏ శాఖలోనూ ఒక పోస్ట్ కూడా భర్తీ చేయనప్పటికీ ఎందుకు నోరు మెదపడం లేదో నిరుద్యోగ యువత ప్రశ్నించాలని నిలదీయాలన్నారు.. ఎన్నికల బరిలో నిలిచిన నయా నయీంతో పాటు పది సంవత్సరాలు దేశాన్ని పాలించిన భాజపా ప్రభుత్వం ఏ వర్గానికి వరగపెట్టింది ఏమీ లేదని, శ్రీరాముడు పేరు చెప్పుకొని కాలం వెళ్లదీస్తున్న పరిస్థితులను ప్రజలు అర్థం చేసుకున్నారని, ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను కనీసం వ్యతిరేకించని బీజేపీ పార్టీ పక్షాన ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలిచిన వ్యక్తికి ఓటు వేసిన ప్రయోజనం ఉండదన్నారు.. బీఆర్ఎస్ పక్షాన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలిచిన రాకేష్ రెడ్డికి పార్టీలకతీతంగా ఓట్లు వేసి గెలిపించాలని ఆయన పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

## పెన్న అనంతరామ శర్మకు ఘన నివాళులు

**నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త** స్వాతంత్ర్య సమరయోధులు, సిపిఐఎం సీనియర్ నేత కామ్రేడ్ పెన్న అనంతరామ శర్మ మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం నల్లగొండ సిపిఐఎం కార్యాలయంలో పార్టీ నాయకుల సందర్శనార్థం ఉంచిన ఆయన మృతదేహానికి మండల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు.నివాళులు



అర్పించిన వారిలో మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి గౌడ్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, దండు రవి, కృష్ణారెడ్డి, కల్లూరి కంట మహేశ్వరం, నాగరాజు, శంకర్, శ్రీను, లింగస్వామి తదితరులు ఉన్నారు.

# రామగుండం మణుగూర్ రైల్వే కోల్ కారిడార్‌కు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

- భూసేకరణకు ఆదేశాలు జారీ



**మంథని - ప్రభాతవార్త:** రామగుండం నుండి మణుగూర్ వరకు భూపాలపల్లిని కలుపుకుంటూ రైల్వే కోల్ కారిడార్‌నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికోసం కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 2.911కోట్లుగా నిర్ణయించింది. ఈమేరకు ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. సింగరేణి గనుల విస్తరణ ప్రాంతాన్ని కలుపుతూ నిర్మించే ఈ రైల్వే కోల్ కారిడార్ నిర్మాణంతో పెద్దపల్లి జిల్లా రామగుండం నుండి మంథని మండలం మీదుగా భూపాలపల్లి జిల్లా తాడిచెర్ల ఓపెన్‌కాస్టు మీదుగా భూపాలపల్లి బొగ్గుగనుల నుండి ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూర్‌కు రైల్వే సౌకర్యం ఏర్పడనున్నది. ఈ రైల్వే లైన్ నిర్మాణంతో దూరంతో పాటు బొగ్గురవాణ వ్యయం కూడ తగ్గనున్నది. రామగుండం నుండి మణుగూర్ రైల్వే కోల్ కారిడార్ నిర్మాణం 207 కిలోమీటర్ల పరిధిలో సింగరేణి ఓపెన్‌కాస్టులను కలుపుకుంటూ వెళ్లనున్నది. దీనికోసం కేంద్రం నాలుగు జిల్లాల్లో ప్రధాన రైల్వేస్టేషన్లను గుర్తించినట్లు తెలిసింది. కాగా ఈ రైల్వే లైన్ నిర్మాణం పూర్తి అయితే దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క -సారలమ్మజాతరకు కూడ రైల్వే సౌకర్యం కల్పించినట్ల అవుతుంది. మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల ప్రయాణికులు కొత్తగూడెం వెళ్లాలంటే కాజీపేట మీదుగా తిరిగి వెళ్లాల్సి వస్తుంది. కొత్త రైల్వేలైన్ పూర్తి అయితే వందల కిలోమీటర్ల దూరంభారం తగ్గే అవకాశం ఉంటుంది. రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు భూసేకరణకు పనులు మొదలుపెట్టే అవకాశం ఉంది. మంథని ప్రాంతానికి రైల్వేలైన్ కోసం కొన్ని సంవత్సరాల నుండి ఈప్రాంత వాసులు చేస్తున్న పోరాటం రైల్వే కోల్‌కారిడార్ రూపంలో నెరవేరనున్నది.

# రైతుల పక్షాన నిలబడి పోరాడుతాం

- అన్ని రకాల వరి ధాన్యానికి ఇచ్చేదాకా వదిలిపెట్టం - కాంగ్రెస్ సర్కార్‌పై హరీష్‌రావు ఫైర్



**కొడిమ్యాల,ప్రభాతవార్త :** కొడిమ్యాల మండలం పూడూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలు ఇచ్చిన హామీలో భాగంగా వారి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని అడిగిన పాపానికి రైతులను కుక్కలతో పోల్చుతుందని మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు.గురువారం కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శించుకొని మొక్కులు చెల్లించి అనంతరం మండలంలోని పూడూర్ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు.కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్ల కే బోనస్ ఇవ్వాలని సన్నాయి నొక్కులు నొక్కుతుందని మండిపడ్డారు.అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇచ్చేదాకా రైతుల పక్షాన నిలబడి పోరాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్‌గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్‌రెడ్డి,లింగాగౌడ్,కొత్తూరి స్వామి,రమేష్,పార్టీ శ్రేణులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో/సుల్తానాబాద్, ప్రభాతవార్త:** జిల్లాలో ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ చేసి, సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని ధనలక్ష్మి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి, గోదాంలను అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కాట్నపల్లి గ్రామంలోని ధనలక్ష్మి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి ప్రక్రియ, గోదాములను పరిశీలించి, ఎప్పటికప్పుడు ధాన్యం దిగుమతి వెంట వెంటనే పూర్తి చేసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోత విధించడానికి వీలు లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్, రైస్ మిల్లర్లు, రైతులు పాల్గొన్నారు.

# స్కూల్ యూనిఫామ్స్ త్వరగా రెడీ చేయాలి

- సంవత్సరం పాటు విద్యార్థులు ధరించేలా కుట్టండి
- మన్నికగా ఉండేలా చూడండి - మీ పిల్లల బట్టలే కుడుతున్నామనుకోండి
- స్కూల్లు ప్రారంభమయ్యే లోపు విద్యార్థులకు అందించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సంవత్సరం పాటు ధరించేలా మన్నికగా యూనిఫామ్స్ కుట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నిర్వాహకులకు సూచించారు. స్కూల్లు ప్రారంభమయ్యే లోపు యూనిఫామ్స్ రెడీ చేయాలని పేర్కొన్నారు. గురువారం గంగాధర మండలం రంగారావు పల్లిలో మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ యూనిఫామ్స్ కుట్టే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. యూనిఫామ్స్ కుడుతున్న స్వశక్తి మహిళలతో మాట్లాడారు. రోజుకు ఎన్ని యూనిఫామ్స్ కుడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. దుస్తులు సంవత్సరం కాలం పాటు మన్నికగా ఉండేలా డబుల్ స్టిచ్చింగ్ చేయాలని సూచించారు. లేకపోతే తొందరగా కుట్లు పోతాయని వివరించారు. యూనిఫామ్స్ మీ పిల్లలవే కుడుతున్నామనుకొని భావించి మంచిగా కుట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యూనిఫామ్స్‌కి వాడే దారానికి సంబంధించిన ఖర్చులు తాను చెల్లిస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా దుస్తులు తీసుకురావడానికి అయ్యే రవాణా ఖర్చులు కూడా చెల్లిస్తామని చెప్పారు. స్కూల్స్ ప్రారంభమయ్యే లోపు యూనిఫామ్స్ రెడీ కావాలని పేర్కొన్నారు. ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు యూనిఫాంలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కస్తూర్బా, మోడల్ స్కూల్లు, అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 30,810 మందికి యూనిఫామ్స్ అందించే ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. యూనిఫామ్స్ కుట్టే ప్రక్రియ వేగవంతంగా సాగుతున్నదని, ఇందులో స్వశక్తి మహిళలు నిమగ్నమై ఉన్నారని వివరించారు. వారు ఎంతో శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డిఏ సునీత, డీఎల్పీఓ రాంబాబు, తహసిల్దార్ వినయ్ కుమార్, డిపిఎం ప్రవీణ్, ఎంపీఓ జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్నకు మొక్కు చెల్లించిన హరీష్ రావు





**మల్యాల, ప్రభాత వార్త:** మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గురువారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. గత శాసనసభ ఎన్నికల సందర్భంగా తన గెలుపునకై కట్టిన ముడుపును చెల్లించుకునేందుకు హరీష్ రావు బుధవారం రాత్రి కొండగట్టుకు చేరుకోని ఉదయం 6 గంటలకి ఆలయంలో శ్రీ స్వామి వారి దర్శనానికి వచ్చి ముడుపును విడిచి మొక్కు చెల్లించుకున్నారు. కాగా ఆలయ అర్చకులు శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించి శ్రీ స్వామివారి ఆశీర్వచనాలు అందించారు. ఆయనతో పాటు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవి శంకర్, మల్యాల జడ్పిటిసి రామ్ మోహన్ రావు, ముత్యంపేట మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలి

- క్రీడల వల్ల ఆత్మ విశ్వాసం,క్రమశిక్షణ ఏర్పాడుతుంది
- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** యువతో చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడాలతో క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం ఏర్పడుతుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు.జిల్లా పోలీస్ స్టేషన్‌లలో ఏర్పాటు చేసిన దోస్తి మీట్‌ను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల,తంగళ్ళపల్లి ,ఎల్లారెడ్డిపేట స్టేషన్ పరిధిలో క్రీడాలను ప్రారంభించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉంటుందని చెడు వ్యసనాలు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఉద్దేశ్యంతో కమ్యూనిటి పోలీసింగ్‌లో భాగంగా జిల్లాలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు మాదకద్రవ్యాల వలన కలుగు అనర్ధాలపై ప్రతి ఒకరికి అవగాహన కల్పించడానికి జిల్లా పోలీస్ అధ్వర్యంలో దోస్తిమీట్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ క్రీడల్లో మండల స్థాయిలో గెలుపొందిన జట్లు జిల్లా స్థాయి నిర్వహించే పోటీలు నిర్వహించే పోటీల్లో పాల్గొంటారు అని అన్నారు.యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని క్రీడల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని అన్నారు. నిజ జీవితంలో అలవర్చుకుంటు ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు.నిజ జీవితంలో సమిష్టి కృషితో విజయాలను సులువుగా చేరుకోగలమనే ఉదాహరణ క్రీడలని అన్నారు. క్రీడ ఓటమి చెందిన వారు తమ లోపాలను సవరించుకొని ముందుకు వెళ్లడం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్, సిఐలు రఘుపతి, సదన్ కుమార్, సుధాకర్, రమాకాంత్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

